జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 327 విశాఖపట్నం | మంగళవారం 25 జులై 2023 | 8 పేజీలు | వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్ట్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.


# ఇవాళ పునాది రాయి వేస్తున్నా..

# అమరావతి మన అందరిది: జగన్



గుంటూరు : " ఇవాళ పునాది రాయి వేస్తున్నా. ఇక నుంచి అమరావతి మన అందరిది " అని ఎపి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ అన్నారు. సోమవారం ఉదయం సిఎం జగన్ గుంటూరులో పర్యటించారు. కృష్ణాయపాలెంలో ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి.. లబ్దిదారులకు ఇళ్ల పట్టాలు అందించి.. మోడల్ హౌజ్‌లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం వెంకటపాలెంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. నేడు పేదల విజయంగా ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. పేదల వ్యతిరేకులంతా 18 కేసులు వేశారని, ఇందుకోసం ఎక్కని గడపంటూ లేదు అని అన్నారు. మూడేళ్లు పేదల తరపున పోరాటం చేశామని, అందుకే.. ఇది పెత్తందారుల మీద పేదల ప్రభుత్వం సాధించిన విజయం అని అభివర్ణించారు. రాక్షస బుద్ధితో ఉన్నవారితో యుద్ధం చేస్తున్నామన్నారు. ఇళ్లు కట్టిస్తానని గతంలో చంద్రబాబు పేదలను మోసం చేశారని, పేదవాడికి ఇల్లు రాకూడదని.. అడ్డుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారని, దీనికోసం సుప్రీం కోర్టు వరకు వెళ్లి మరీ ప్రయత్నించారని, ఇలాంటి పరిస్థితి మరెక్కడా రాకూడదని సిఎం జగన్ అన్నారు. ఈ పెత్తందారులు.. పేదవాడికి ఇంగ్లీష్ మీడియం అవసరమా ? అని ప్రశ్నించిన వాళ్లు.. తమ పిల్లలను ఇంగ్లీష్ మీడియం స్కూళ్లలో చదివిస్తారు అని సిఎం జగన్ ఎద్దేవా చేశారు. సంక్షేమం అందిస్తుంటే రాష్ట్రం శ్రీలంక అవుతుందంటూ ప్రచారం చేస్తారనీ, మరి చంద్రబాబు తన హయంలో పేదలకు ఉపయోగపడే పనులు ఎందుకు చేయలేదు అని ప్రశ్నించారు. పేద పిల్లలు బాగుపడడం వాళ్లకు ఇష్టం లేదనీ, పెత్తందారుల బుద్ధి ఎలా ఉందో గమనించాలని సిఎం జగన్ విజ్ఞప్తి చేశారు. పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తే రాజధాని అభివృద్ధి చెందదని కొందరు వాదించారనీ, పేరుకు ఇది రాజధాని.. అలాంటిది పేదలు ఇక్కడ ఉండకూడదా ? అని సిఎం అడిగారు. అందుకే.. ఇప్పుడు పేదలకు అండగా మార్పు మొదలైందన్నారు. " అమరావతిని సామాజిక అమరావతిగా ఇవాళ పునాది రాయి వేస్తున్నా. ఇక నుంచి అమరావతి మన అందరిది " అని ముఖ్యమంత్రి అన్నారు. అక్కచెల్లెమ్మల పేరిటే ఇళ్ల స్థలాలు ఇచ్చామన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 2.70 లక్షలు ఖర్చు చేస్తున్నామని సిఎం తెలిపారు. 793 ఇళ్ల నిర్మాణం కోసం రూ. 1,370 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. అన్ని సౌకర్యాలతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తున్నామన్నారు. నాలుగేళ్లుగా ఎంతో మంచి చేశామని, గత ప్రభుత్వం చేయని మంచి చేశామని ముఖ్యమంత్రి చెప్పారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉండాలని కోరారు. ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా.. ఇళ్లు కట్టించి ఇవ్వకుండా అడ్డుతగిలిన ప్రబుద్ధులు ఉన్నారని సిఎం జగన్ ఆరోపించారు. ఒక చంద్రబాబు, ఒక ఈనాడు, ఒక ఆంధ్రజ్యోతి, ఒక టీవీ5, ఒక దత్తపుత్రుడు.. వీళ్లకు తోడు చంద్రబాబు పుట్టించిన ఊరు-పేరు లేని సంఘాలు. వీళ్లంతా పేదవాడికి ఇల్లు రాకూడదని ఎన్నో ప్రయత్నాలు చేశారని చెప్పారు. ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి ఎపి రాష్ట్రంలోనే చూశాం అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.



## 30న పీఎస్ఎల్‌వీ సీ-56 ప్రయోగం

తిరుపతి : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో వాణిజ్యపరమైన రాకెట్ ప్రయోగానికి సిద్ధమవుతోంది. పీఎస్ఎల్వీ సి-56 రాకెట్ ప్రయోగానికి శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ లో సన్నాహాలు జరుగుతున్నాయి. జులై 30న సింగపూర్‌కు చెందిన 7 ఉపగ్రహాలను ప్రయోగించనున్నట్టు ఇస్రో సోమవారం తెలిపింది. సింగపూర్‌కు చెందిన డిఫెన్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏజెన్సీ (డీఎస్టీఏ), ఎస్టీ ఇంజినీరింగ్ భాగస్వామ్యంతో డీఎస్-ఎస్ఏఆర్ ఉపగ్రహాన్ని అభివృద్ధి చేసినట్టు వెల్లడించింది. జూలై 30 ఉదయం 6.30 గంటలకు శ్రీహరికోటలోని స్పేస్ పోర్ట్ మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి డీఎస్ఎల్‌వీ-ఎస్ఏఆర్ ఉపగ్రహం పీఎస్ఎల్‌వీ-సీ56 ప్రయోగించనున్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

### నేటి నంచి తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాలు ..



విశాఖపట్నం : బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీంతో వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంపై ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాలను ఆనుకుని ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. రేపటికి అల్పపీడనంగా మారుతుందని, 26 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశాలున్నాయని ఐఎండీ వివరించింది. ఇది క్రమేపీ ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాల వెంబడి పయనిస్తుందని పేర్కొంది. తాజా బులెటిన్ ప్రకారం. . ఈ నెల 25 నుంచి 28 వరకు కోస్తాంధ్ర, యానాం, తెలంగాణ రాష్ట్రాల్లో పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ నెల 25 నుంచి 26 వరకు రాయలసీమ ప్రాంతంలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. కాగా, వాతావరణ శాఖ తెలంగాణలో రెడ్ అలర్ట్ ప్రకటించింది. వచ్చే మూడు రోజుల్లో రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఇప్పటికే ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ తాజాగా రెడ్ అలర్ట్ ప్రకటించింది. 25, 26, 27 తేదీల్లో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని చెప్పింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

## జగన్ పాలనలో 'వృక్ష విలాపమే': పవన్ కల్యాణ్



అమరావతి: వైకాపా పాలనలో వృక్షాలు విలపిస్తున్నాయంటూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో చెట్లు నరికిన ఫొటోలను ఆయన తన ట్విటర్‌లో పోస్ట్ చేశారు జనసేనాని పవన్ కల్యాణ్ . సీఎం జగన్ పర్యటనల సందర్భంగా చెట్లు నరికే ప్రక్రియ కొనసాగిస్తున్నారంటూ విమర్శలు చేశారు. విచక్షణారహితంగా చెట్లు నరకవద్దని సంబంధిత అధికారులకు సీఎస్ చెప్పాలన్నారు. కోనసీమలో కొబ్బరి చెట్టును ఇంటికి పెద్ద కొడుకుగా భావిస్తారని అటువంటి కొబ్బరి చెట్లను సైతం నిలువునా నరికేశారని పవన్ ఆక్షేపించారు. తమిళనాట చెట్టును కుటుంబ సభ్యునిగా చూసుకుంటారన్నారు. ఈ రాష్ట్రంలో ఆస్తులు కూడబెట్టుకొనే వాళ్లు ఈ విషయం కూడా తెలుసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జంధ్యాల పాపయ్యశాస్త్రి 'పుష్ప విలాపం' పద్యాలను పవన్ ప్రస్తావించారు.

## నిలిచిన పోలవరం పనులు


### ఎగువ, దిగువ కాఫర్ డ్యాము మధ్య సీఫేజీ జలాలు



పోలవరం : పోలవరం ప్రాజెక్టు ఎగువ, దిగువ కాఫర్ డ్యాముల నడుమ జరుగుతున్న ఇసుక డంపింగ్, డయాఫ్రంవాల్ ప్రాంతంలో అగాధాల పూడ్చివేత, వైబ్రో కాంపాక్షన్ పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ఎగువ, దిగువ కాఫర్ డ్యాముల నడుమ సీఫేజీ జలాల నీటిమట్టం పెరగడంతో పనులను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. వరద ప్రభావం వల్ల ప్రధాన డ్యామ్ నిర్మాణ పనులు ఆగినా... వరద ప్రభావం లేని ప్రాంతాల్లో పనులు సజావుగానే కొనసాగుతాయని పోలవరం ప్రాజెక్టు ఎస్ఇ నరసింహమూర్తి తెలిపారు. పోలవరం నుండి 9,36,296 లక్షల క్యూసెక్కుల వరద జలాలను దిగువకు విడుదల చేసినట్లు ఇఇ పి.వెంకటరమణ పేర్కొన్నారు.

## పార్లమెంట్‌లో విపక్షాల ఆందోళన..!

### సజావుగా జరిగేలా చూడాలని ప్రతిపక్ష నేతలకు రాజ్‌నాథ్ ఫోన్‌కాల్



మణిపూర్‌తో పాటు పలు అంశాలపై చర్చకు డిమాండ్ చేస్తూ విపక్షాలు చేస్తున్న ఆందోళనతో పార్లమెంట్ ఉభయసభలు దద్దరిల్లుతున్నాయి. అయితే, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విపక్ష పార్టీల నేతలతో టెలీఫోన్‌లో సంభాషించారు. పార్లమెంట్ సమావేశాలను సజావుగా సాగేలా చూడాలని కోరారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే, తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు సుదీప్ బందోపాధ్యాయతో మాట్లాడారు. పార్లమెంట్‌లో నెలకొన్న ప్రతిష్ఠంభనకు ముగింపు పలుకనున్నట్లు బీజేపీ వర్గాలు పేర్కొన్నాయి. అలాగే పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రతిపక్ష నేతలను సంప్రదిస్తున్నారని చెప్పారు. లోక్‌సభలో ఉప సభాపతి రాజ్‌నాథ్ సింగ్ సోమవారం మాట్లాడుతూ పార్లమెంట్‌లో అన్నిఅంశాలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. మణిపూర్ ఘటన ఖచ్చితంగా చాలా తీవ్రమైన విషయమన్నారు. యావత్ దేశం సిగ్గుపడేలా చేసిందన్నారు. అయితే ఈ అంశంపై చర్చించాలని పలువురు విపక్ష ఎంపీలు సోమవారం వాయిదా నోటీసులు ఇచ్చారు. మణిపూర్‌లో జరిగిన హింసాకాండపై విపక్షాల చర్చకు పట్టుపట్టడంతో వరుసగా మూడో రోజు రాజ్యసభ కార్యకలాపాలకు అంతరాయం కలిగింది. ఆ తర్వాత రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ సోమవారం సభలోని అన్ని పార్టీల నేతల సమావేశానికి పిలుపునిచ్చారు. (మిగతా 5లో..)

## లోన్ రికవరీ ప్రక్రియలో బ్యాంకులకు ఆర్థిక మంత్రి కీలక సూచన



న్యూఢిల్లీ : రుణాలను వసూలు చేసే క్రమంలో పరుషంగా వ్యవహరించరాదని, ఈ తరహా కేసులను సున్నితంగా, మానవత్వంతో డీల్ చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులకు సూచించారు. చిరు వ్యాపారులు, రుణ గ్రహీతల రుణ చెల్లింపు ప్రక్రియకు సంబంధించి ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో సోమవారం మంత్రి సీతారామన్ జోక్యం చేసుకుని కొన్ని బ్యాంకులు రుణాల రీపేమెంట్స్ విషయంలో పరుషంగా వ్యవహరిస్తున్న తీరు తన దృష్టికి వచ్చిందని చెప్పారు. ఈ విషయంలో బ్యాంకులు పరుషంగా వ్యవహరించరాదని మానవత్వంతో సున్నితంగా ఈ కేసులను డీల్ చేయాలని బ్యాంకులకు ప్రభుత్వం సూచిస్తోందని తెలిపారు. చెల్లించాల్సిన రుణ మొత్తాన్ని బ్యాంకులు రికవరీ చేయాలనుకుంటే చట్టంలో పొందుపరిచిన విధానం ప్రకారం రికవరీ చేయాలని మద్రాస్ హైకోర్ట్ గతవారం స్పష్టం చేసింది. బ్యాంకులు నియమించిన ప్రైవేట్ ఏజెంట్ల ద్వారా దౌర్జన్యంగా రికవరీ ప్రక్రియ చేపడితే దాన్ని అనుమతించబోమని కోర్టు తేల్చిచెప్పింది. రుణ మొత్తాన్ని రాబట్టేందుకు బ్యాంకులు అంగబలం ప్రదర్శించరాదని పేర్కొంది. రికవరీ ఏజెంట్స్‌పై ఫిర్యాదులు వస్తే ఏజెంట్ల నియామకం చేపట్టకుండా బ్యాంకులపై తాము నిషేధం విధిస్తామని ఆర్‌బీఐ 2008లో జారీ చేసిన సర్క్యులర్‌లో బ్యాంకులను హెచ్చరించింది.




# విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం

**సంఘ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె పాటి ప్రభాకర్ విశ్వకర్మ**

**బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘ జిల్లాకమిటీ నియామకం**

**సమిష్టిగా ఉండి సమస్యల ను పరిష్కరించుకుందామని పిలుపు**




చీరాల,జూలై 24, ప్రజాపాలన : విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమమే తన లక్ష్యమని, సమిష్టిగా ఉండి సమస్యలను పరిష్కరించుకుందామని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు గొర్రెపాటి ప్రభాకర్ విశ్వకర్మ పిలుపు నిచ్చారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, విశ్వ బ్రాహ్మణ కాలనీ, బ్రహ్మం గారి గుడి ఆవ రణలో, వంగిపురపు చిత్తరంజన్ శర్మ అధ్యక్షతన జరిగిన, బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆవిర్భావ సమావేశానికి, ముఖ్యఅతిధిగా సంఘ రాష్ట్ర అధ్యక్షులు గొర్రెపాటి ప్రభాకర్ విశ్వకర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గొర్రెపా టి ప్రభాకర్ విశ్వకర్మ మాట్లాడుతూ, విశ్వబ్రాహ్మణ సంఘీయుల అభివృద్ధికి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. వీరితో పాటు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళబత్తుల శ్రీనివాసరావు, రాష్ట్ర కోశాధికారి కోనూరి రాజశేఖర్, రాష్ట్ర గౌరవఅధ్యక్షులు భవిరి శంకర్ నాడ్, రావూ రి లక్ష్మయ్య,(ప్రకాశం జిల్లా అధ్య క్షులు)జిల్లా ఫిషరీస్ జేడీ పూడి సురేష్, ప్రముఖ మిమిక్రి ఆర్టిస్ట్ దేవాదాయశాఖ అధికారి భవిరి రవి, రాష్ట్ర మాజీ కోశాధికారి మేడపి వెంకటప్రసాద్, గుంటూరు జిల్లా అధ్యక్షులు సిద్ది చిరంజీవచారి, బాపట్ల జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కదలి జగదీష్ కుమార్, బాపట్ల పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వెదురుపర్తి లక్ష్మణ్ మూర్తి, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి మచ్చా సుధాకర్, యువజన సంఘం అధ్యక్షులు మొగంటి అనిల్ కుమార్, బ్రహ్మం గారి గుడి అధ్యక్షులు కె బ్రాహ్మజీ అద్దంకి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అనంతు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఫణిదపు శ్రీనివాసరావు, వేల్పూరి చిరంజీవి, కుందుర్తి ప్రసన్న, చీరా ల ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు ఫణిదపు శివాంజనేయప్రసాద్, అంగలకుదిటి వీరభద్రాచారి, ఆదిమూలం ప్రభాకరరావు, మణికేశ్వ రపు మధు, న్యాయవాది కొణికి శేషగిరిరావు, సంగోజీ శ్రీనివాస్‌రావు, సున్నం సుబ్బారావు, ముదపాక విశ్వనాధ్ చార్యులు, చోడ సుందర దుర్గారావు, చోడ వెంకోజీ, చోడ సుబ్బారావు, వెల్లటూరి బసంతు కుమార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాపట్ల జిల్లా నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

- ఏకగ్రీవంగా ఎన్నికైన బాపట్ల జిల్లా నూతన కార్యవర్గం

అధ్యక్షులుగా ఉలవలపూడి సురేష్ కుమార్(భట్టిప్రోలు), ప్రధాన కార్యదర్శి గా గోనుగుంట్ల కోటి లింగాచారి(బావట్ల), కోశాధికారిగా ఉండవల్లి కృష్ణమూర్తి(మార్టూరు), గౌరవ అధ్యక్షులుగా వంగిపురపు చిరంజీవ.చిత్తరంజన్ శర్మ (బాపట్ల), గౌరవ సలహాదారులు గా సున్నం సుబ్బారావు (బాపట్ల),జిల్లా ఉపాధ్యక్షులుగా అత్తలూరి రాజేంద్ర ప్రసాద్, జిల్లా కార్యదర్శులుగా చోడా సుందర దుర్గారావు(ఇంకొల్లు), చోడా సుబ్బారావు (అద్దంకి)లు, రాష్ట్ర కార్యదర్శులుగా అనంతు శ్రీనివాసరావు(అద్దంకి), సంగోజు శ్రీనివానరావు(బావట్ల)లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.త్వరలో అన్ని మండలాల ఉద్యోగులతో, పూర్తిస్థాయి జిల్లా కమిటీని, ఏర్పాటు చేయడం జరుగుతుందని, రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు.

# రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి: వామ పక్షం నాయకులు



పల్నాడు జిల్లా . నరసరావుపేట జూలై 24. (ప్రజాపాలన ప్రతినిధి): మోడీ దుష్పరిపాలన నుండి రైతులను, శ్రామికులను కాపాడాలని కోరుతూ ఈనెల 30వ తేదీ విజయవాడ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో జరిగే కర్షక, కార్మిక రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని,పల్నాడు జిల్లా నరసరావుపేట మార్కెట్ యార్డులో సోమవారం జరిగిన కార్మిక కర్షక సంయుక్త సదస్సు పిలుపునిచ్చింది. ఈ సమీక్ష సమావేశానికి ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు అధ్యక్షత వహించారు. ఈ సదస్సు లో రైతు సంఘం నాయకులు,కౌలు రైతు సంఘం, నాయకులు మరియు కార్మిక సంఘం నాయకులు, సిఐటియు నాయకులు, ఏఐటీయూసీ నాయకులు, పి.కే.ఎస్. నాయకులు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, వామపక్షం నాయకులు, అఖిలపక్షం నాయకులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ మాట్లాడుతూ ఢిల్లీలో 13 నెలలుగా చేసిన రైతాంగ పోరాట సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు, స్వామినాథన్ సిఫార్సులు ప్రకారం రైతాంగానికి మద్దతు ధరలు చట్టం చేస్తామని, విద్యుత్ చట్ట సవరణ బిల్లు- 2020 వెనక్కి తీసుకుం టామని, రైతాంగానికి రుణమాఫీ చేస్తామని, హామీ ఇచ్చి నేటికీ అమలు చేయకుండా తాత్సారం చేస్తుందని విమర్శించారు. అదేవిధంగా కేరళ తరహాలో రుణ విమోచన చట్టం చేసి రైతాంగాన్ని ఆత్మహత్యల నుండి కాపాడాలని, డిమాండ్ చేశారు. కావున రైతాంగ, కార్మిక సమస్యల పరిష్కారం కోసం జరిగే ఈ సదస్సులో పల్నాడు జిల్లా నుండి పెద్ద ఎత్తున రైతులు, కార్మికులు, పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాలైన సిఐటియు జిల్లా కోశాధికారి శివకుమారి, ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ, కేంద్ర ప్రభుత్వం నేడు నాలుగు లేబర్ కోడ్ లనుతెచ్చి, కార్మిక వర్గాన్ని మరోసారి బానిసలుగా మార్చడానికిచూస్తుందని, కావున కార్మిక హక్కుల రక్షణ కోసం రైతాంగం, కార్మిక వర్గం చేయి కలిపి పోరాడాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఉలవపూడి రాము మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండుగ చేస్తామని చెప్తున్నటువంటి ప్రభుత్వాలు, నేడు వీరు అనుసరించే విధానాల వల్ల బలవంతంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, కావున రైతాంగం పోరాటాల ద్వారానే తమ హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈవూరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నూటికి 60 శాతం ప్రజల ఆధారపడ్డ వ్యవసాయ రంగాన్ని ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే విధానాలతో మరింత సంక్షోభంలోకి కూరుకు పోతుందని, కావున వ్యవసాయ రంగాన్ని కాపాడుకునే దానికోసం ఐక్య పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయాలని ప్రధానంగా వరిక పుడిశల ప్రాజెక్టు నిర్మాణం వెంటనే చేపట్టాలని, మిర్చి రైతులకు దిగుబడి ఆధారిత భీమా అమలు చేయాలని, మరియు సిమెంటు పరిశ్రమల కోసం తీసుకున్నటువంటి భూముల్లో పరిశ్రమల నిర్మాణం జరిగే వరకూ ఆ భూములు రైతాంగానికి సాగుకు అప్పగించాలని,మరియు తదితర డిమాండ్లతో తీర్మానం ఆమోదించడం జరిగింది. అదేవిధంగా మణిపూర్ లో జరుగుతున్నటువంటి హింసకాండను తక్షణమే ఆపివేయాలని , ఈ మారణ హోమానికి కారకులైన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని కోరుతూ సమావేశం తీర్మానం చేయడం జరిగింది.ఈ రౌండ్ టేబుల్ సదస్సులో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు తమ ఓటు ద్వారా రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు,కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి బాలకృష్ణ, కామినేని రామారావు, సిఐటియు నాయకులు గుంటూరు మల్లేశ్వరి, పీకేఎస్ నాయకులు కంబాల ఏడుకొండలు, సిపిఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, నవైక్య ఆంధ్రప్రదేశ్ ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యస్.కె. కెజిలాని మాలిక్ తదితరులు ప్రసంగించారు. అనంతరం రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షేక్ సిలార్ మసూద్, కొండ్రు ఆంజనేయులు, వైదన వెంకట్,వి రంగయ్య గాడిదమల్ల పిచ్చారావు, తిమ్మిశెట్టి హనుమంతరావు వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు

# పామర్రు ఘటనకు ఉయ్యూరు కేంద్రం కానుందా..!




ఉయ్యూరు, ప్రజా పాలన ప్రతినిధి జూలై 23 : పట్టణంలో రోజురోజుకీ పెరుగుతున్న హైటెక్ వ్యభిచారానికి చెక్ పెట్టాలని అనేకసార్లు పలు మీడియా సంస్థలు వార్తలు కథనాలు ప్రచురించిన పట్టించుకోకపోవడంతో పట్టణ పరిధిలోని పలు లాడ్జిల్లో అఘాయిత్యాల సంఖ్య పెరుగుతుంది. కాలక్షేపం పేరుతో పగలు రాత్రి తేడా లేకుండా లాడ్జీలో రూములు తీసుకొని వ్యభిచారానికి పాల్పడుతున్నారు .ఉయ్యూరు పట్టణం లో విద్యను అభ్యసించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిమంది విద్యార్థులు వస్తున్న క్రమంలో లాడ్జీలకు గిరాకీ పెరిగింది. అసాంఘిక శక్తులకు నిలయంగా వ్యభిచార గృహాలకు చిరునామాగా పలు లాడ్జిలు రెస్ట్ హౌస్లు గెస్ట్ హౌస్లు హొటల్లు మారాయి .గతంలో బయట ప్రాంతాల నుండి యువతీ యువకులు లేదా కొందరు వ్యక్తులు లాడ్జిలను ఉపయోగిస్తున్నారు ఈ క్రమంలో వారితో పాటు విద్య అందుకుంటున్న పాఠశాల స్థాయితోపాటు కళాశాల స్థాయి విద్యార్థుల సైతం ఆయా లాడ్జీలకు బారులు ఉయ్యూరు పట్టణంలో నిత్యం పండుగలా జరుగుతున్న ఈ అకృత్యాలను ఆపే నాథుడే కరువడంతో చిన్న వయసులోనే అమాయక బాలికలు ప్రాణాలు కోల్పోతున్నారు. దీంతో ఉయ్యూరు పట్టణంలో నిఘానేత్రం నిద్రపోతున్న వేళ మామూళ్ల మత్తులో జోగుతున్న వేళ ఇలాంటి ఘటనలు దుర్ఘటనలు సహజమేలే అంటూ పట్టణవాసులు అవహేళన చేస్తున్నారు .ప్రస్తుతం పామర్రు నియోజకవర్గంలో నిభానపుడి గ్రామానికి చెందిన ఓ దళిత విద్యార్థిని తెలిసి తెలియని వయసులో చేసిన తప్పుకు ప్రాయశ్చిత్తంగా మనస్థాపం చెంది విగత జీవిగా మృత్యువాత పడిన ఘటనకు ఉయ్యూరు పట్టణం కేంద్ర బిందువుగా మారింది. విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉయ్యూరు సర్కిల్ ప్రాంతం ఉంది. ఇటీవల జిల్లాల విభజనలో భాగంగా ఉయ్యూరు సర్కిల్ కాస్త కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం పరిధిలోకి రావడంతో ఉయ్యూరు పట్టణంలోని శాంతిభద్రతలకు రక్షణ కరువైంది అనిపిస్తుంది. రక్షణ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోకుండా మామూలు మత్తులో జోగుతూ తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించడంతో ఇలాంటి దుర్ఘటనలు నిత్యం చోటు చేసుకుంటూనే ఉన్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పామర్రు మండలం నిబానుపూడి గ్రామానికి చెందిన ఓ విద్యార్థిని నిమ్మకూరు గర్ల్స్ హాస్టల్ లో విద్యనభ్యసిస్తోంది. ఈ క్రమంలో ఇటీవల ఇంటికి వచ్చిన తను స్నేహితులుగా చెప్పుకుంటూ తన వెంట తిరుగుతూ ప్రేమ పేరుతో దగ్గరైన యువకుడు ఆ బాలికకు సోదరుడు వరుసైన యువకుడుతో కలిసి ఇటీవల ఉయ్యూరు పట్టణంలోని రామచంద్ర రెస్ట్ హౌస్ (లాడ్జి)కి ఆ ఇద్దరు యువకులతో కలిసి సుమారు గత నాలుగు రోజుల క్రితం వచ్చారు .కాగా ఆ బాలిక రెండు రోజుల తర్వాత మంత్రిపాలెం కాలువలు మృత్యువాత పడి మిగతాజీవిగా స్థానికులకు కనిపించింది సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించుగా తమ బిడ్డేనని గుర్తించినట్లు పోలీస్ శాఖ ప్రకటించింది. కాదా బాలికను రామచంద్రా రెస్ట్ హౌస్ కు తీసుకువచ్చిన యువకులిద్దరూ బీసీ సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో ఫోక్సో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ తో పాటు పలు సెక్షన్ల పై కేసు నమోదు చేసినట్లు పోలీసు వర్గాలు మీడియాకు తెలిపాయి. ఈ ఘటనపై పునః పరిశీలన చేసిన పోలీస్ యంత్రాంగానికి ఉయ్యూరు పట్టణంలో కాటూరు రోడ్ లో ఉన్న రామచంద్ర రెస్ట్ హౌస్ తో పాటు మిగిలిన లాడ్జీలకు ఉన్న అనుమతులు ఎలాంటి వ్యక్తులకు రూములు అద్దెకివ్వాలి ఎంతకాలం పరిమితి ఎలాంటి నియమ నిబంధనలు పాటించాలని అంశాలపై నిఘానేత్రం స్పందించకపోవడంతోనే ఇలాంటి దురాగతాలు జరుగుతున్నాయని నానుడి లేకపోలేదు. ఇప్పటికే ఉయ్యూరు పట్టణంలో గత పది సంవత్సరాల క్రితం నేషనల్ లాడ్జిలో ఓ వ్యక్తిని నరికి చంపిన ఘటనతో అలజడి రేగింది .నాటినుండి నేటి వరకు పట్టణంలో ఉన్న అన్ని లాడ్జీలు హొటల్లోనూ (రూములు అద్దెకిస్తున్న) సంస్థల్లో ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. నిత్యం తనిఖీలు చేసి పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన పోలీస్ యంత్రాంగం అందుకు విరుద్ధంగా విధులు నిర్వహించడమే కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. నియమ నిబంధనలకు విరుద్ధంగా లాడ్జిలను అద్దెకిస్తూ ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్న లాడ్జిల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకున్నప్పుడే ఇలాంటి ఘటనలకు బ్రేక్ వేయగలమని శాంతి భద్రతలకు రక్షణతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టవేగలమని భావన ప్రజల్లో మెండుగా నెలకొంది. ఇప్పటికైనా రక్షణ శాఖ అధికారులు మామూళ్ల మత్తు వీడి నిఘానేత్రాన్ని పటిష్ట పరచాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# జాషువా సాహిత్య కళా పరిషత్ ఆధ్వర్యంలో జాషువా 52వ వర్ధంతి




గుంటూరు జిల్లా దుగ్గిరాల లో నేడు మహాకవి గుర్రం జాషువా 52 వ వర్ధంతి నివాళులు అర్పించే కార్యక్రమం పెద్దేటి యోహాను గారి "అంతర్జాతీయ గుర్తింపు పొందిన మహాకవి జాషువా సాహిత్య కళా పరిషత్ " వారిచే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అనంతపురం నుండీ మహాబోధి వ్యవస్థాపకులు దాసన్నగారి కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరైనారు.ఈసందర్బంగా ఉదయం 9 గంటలకు స్థానిక పట్టణ కూడలిలో వున్న జాషువా విగ్రహానికి పూలమాలలు సమర్పించి, జాషువా సాహిత్యం ఆశయాలు నెరవేరాలని నినాదాలు ఇస్తూ ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జాషువా విగ్రహంకళాపరిషత్ వ్యవస్థాపకులు, పెద్దిటి యోహాను గారు మాట్లాడుతూ జాషువా ఆనాటి సాంఘిక పరిస్థితులలోనే ఎంతో అద్భుతంగా రచనలు చేసారన్నారు. బహుముఖ ప్రజ్ఞశాలిగా, ఎంతో కృషి చేసి పద్మభూషణ్, బిరుదుతో, గండపెండేరం తొడిగించుకున్న అరుదైన జాతీయ కవిగా అభివర్ణించారు. ముఖ్యఅతిథులు కృష్ణమూర్తి మాట్లాడుతూ అనంతపురం నగరంలో కూడా జాషువా జయంతి వర్ధంతులు గత 27 ఏళ్లుగా వివిధ సాహిత్యసంస్థలు క్రమంతప్పకుండా నిరహిస్తున్నారని, ఈరోజు జాషువా నడయాడిన ప్రాంతంలో జరిగే వేడుకలలో నాకు పాల్గొనే అవకాశం దక్కినందుకు చాలా సంతోషంగా ఉండన్నారు. జాషువా జీవితం, సాహిత్యం ప్రాథమిక స్థాయినుండి, పీ జి స్థాయివరకు పాఠ్యంశంగా పెట్టాలని, జయంతి వర్ధంతులు ప్రభుత్వం నిర్వహించి, జాషువా సేవలకు నివాళులు అర్పించాలన్నారు. మరో అతిథి ఆర్. రమేష్ మాట్లాడుతూ జాషువా సాహిత్యం నేటికీ ఎంతో వున్నతమైనదని, మాకు తెనాలి ప్రాంతంలో జాషువా వారసత్వం కొనసాగిస్తున్న వారు పెద్దేటి యోహాను గారని, క్రమం తప్పకుండా వీరి కృషి వల్ల గత 37 ఏళ్లుగా జాషువా కార్యక్రమాలు నిర్వహిస్తు, ఎంతో స్ఫూర్తి నిస్తున్నారన్నారు. యోహాను గారు చివరగా జాషువా పద్యాగానంతో అహుతులకు రంజింపాజేశారు. కార్యక్రమంలో ప్రేమాకుమార్, కోటేశ్వరరావు,రాజు సంస్థ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పనితీరుకు ప్రజలే సాక్ష్యం: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు




విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు లబ్ధిదారులే నిలువెత్తు సాక్ష్యమని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 59 వ డివిజన్ అజిత్ సింగ్ నగర్లోని గుజ్జల సరళా దేవి కళ్యాణ మండపంలో సోమవారం జరిగిన జగనన్న సురక్ష శిబిరంలో స్థానిక కార్పొరేటర్ ఎండి షాహినా సుల్తానాతో కలిసి ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర చరిత్రలో ఒక సంక్షేమ క్యాలెండర్ ను విడుదల చేసి చెప్పిన తేదీకే లబ్ధిదారుల ఖాతాలలో నేరుగా నగదును జమ చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమని ఈ సందర్భంగా మల్లాది విష్ణు అన్నారు. ప్రజలతో మమేకమవుతూ సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేసే ప్రయత్నంలో మొత్తం ప్రభుత్వ యంత్రాంగం అహర్నిశలు పనిచేస్తోందని చెప్పారు. జగనన్న సురక్ష ద్వారా వీలైనంత ఎక్కువ సేవలను ఇంటింటి సర్వే ద్వారా అందిస్తున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. క్యాంపులు ఏర్పాటు చేసి 11 రకాల సర్టిఫికెట్లను ఎటువంటి యూజర్ చార్జీలు లేకుండా అందజేస్తున్నట్లు వెల్లడించారు. 59వ డివిజన్లలో 742 మందికి కుల., 1,066 మందికి ఆదాయ., ఒకరికి ఈడబ్ల్యూఎస్., ఏడుగురికి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్., 14 మందికి బియ్యం కార్డులతో పాటు వివిధ రకాల సేవల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఉచితంగా సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఆర్ 5 జోన్ లో పేదలకు ఇళ్ల పట్టాలివ్వకుండా తెలుగుదేశం పార్టీ పన్నిన కుట్రలు, అవరోధాలను అధిగమించి 50,793 మంది అక్కచెల్లెమ్మల ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించుకోవడం శుభపరిణామమని మల్లాది విష్ణు అన్నారు. వీరిలో సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి 7,211 మంది లబ్ధిదారులు ఉన్నట్లు వెల్లడించారు. అన్ని వర్గాల శ్రేయస్సును కాంక్షిస్తూ.. లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేరవేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రతిఒక్కరూ అండగా నిలవాలని కోరారు. లిస్థానిక కార్పొరేటర్ ఎండి షాహినా మాట్లాడుతూ మాట మీద నిలబడే వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండటం నియోజకవర్గ ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. ఆకతాయిల ఆగడాలకు చెక్ పెట్టేందుకు ఇటీవల అర్ధరాత్రి ఆయన చేసిన డివిజన్ పర్యటన ప్రజా సమస్యల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా దరఖాస్తుదారులకు 2,782 సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో పీఓయూసీడీ శకుంతల, నార్త్ ఎమ్మార్వో మాధురి, అసిస్టెంట్ కమిషనర్ -2 అనసూయ, నాయకులు హఫీజుల్లా, నందెపు సురేష్, కంభగళ్ల రాజు, నాగుల్ మీరా, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి బకాసురల నుండి బందరును కాపాడండి: కలెక్టర్ ను కోరిన మాజీమంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం, టౌన్ జులై 24: ప్రజాపాలన :కృష్ణాజిల్లా కలెక్టరేట్ లో జరిగిన స్పందన కార్యక్రమంలో మాజీమంత్రి కోల్లు రవీంద్ర మచిలీపట్నంలో జరుగుతున్న మట్టి, ఇసుక అక్రమ తవ్వకాలపై పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోల్లు రవీంద్ర మాట్లాడుతూ.. మచిలీపట్టణం సి.ఆర్.జడ్-1 పరిధిలోని సముద్రతీరం నుండి అక్రమంగా బీచ్ శాండ్ వలన స్థానిక గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవతున్న విషయం గురించి కలెక్టర్ కు ఫిరియాదు చేయడం జరిగింది.మచిలీపట్నం మండలం మంగినపూడి, తపసిపూడి, శిరివెళ్ళపాలెం, గోపువానిపాలెం, మేకవాని పాలెం, కరగ్రహారం గ్రామ పంచాయితీల పరిధిలోని సి.ఆర్.జడ్-1 పరిధిలో వైసిపి నాయకులు అక్రమంగా వేలాది ట్రాక్కుల మట్టిని, ఇసుకను త్రవ్వి సొమ్ముచేసుకుంటున్నారు.అధికారులందరికీ ఈ విషయంపై ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోవడం లేదు. పత్రికల్లో పేజీలు పేజీలుగా వార్తలు వచ్చినా కనీసం అక్కడ ఏం జరుగుతుందో ఎంక్వరీ చేసే నాధుడు లేడు.సముద్రం ఆటుపోటుల నుండి గ్రామాలకు రక్షణగా వున్న ఈ మడ అడవులు, బీచ్ శాండ్, మట్టి, ఇసుకను అధికార పార్టీ వారు యథేచ్ఛగా త్రవ్వేస్తుంటే స్థానికంగా ప్రజలు భయభ్రాంతులకు గురవతుఉన్నారు.ఆటుపోటులకు సముద్రం ముందుకువస్తే తమ గ్రామాలే మొదట బలవ్వాల్సివస్తుందని వాపోతున్నారు. అధికారులకు ఎంతమందికి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోయింది.మంగినపూడి, తపసిపూడి, శిరివెళ్ళపాలెం, గోపువానిపాలెం, మేకవాని పాలెం, కరగ్రహారం గ్రామ పంచాయితీల పరిధిలో మట్టిని పెద్ద పెద్ద యంత్రాలను వినియోగిస్తూ ప్రతిరోజు వందలాది ట్రాప్పర్లతో తరలిస్తున్నారు.ఈ బీచ్ శాండ్లో టిటానియం, ఇల్మెన్కెట్, రూటిల్, జిర్కాన్, సిల్లిమన్కెట్, గార్నైట్ వంటి అరుద్కెన ఖనిజసంపద నిక్షిప్తమై ఉన్నందున ఒకటన్ను బీచ్శాండ్ సుమారు 5వేల రూపాయలు చేస్తుంది, అలా ఒక ట్రిప్పర్కు సుమారు రూ.2 లక్షల విలువచేస్తుంది. అందుకే అధికారపార్టీ, కొంతమంది అధికారులు కుమ్మక్కై ఈ దందాను విచ్చలవిడిగా కొనసాగిస్తున్నారు.కొట్లాది రూపాయల తీరప్రాంత సంపదను తరలించి సొమ్ముచేసుకుంటున్న ఈ అధికార పార్టీ నాయకులకు అడ్డుకట్ట వేసి బీచ్శాండ్ మరియు ఇసుక అక్రమ రవాణాను అపించి, దీనిపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.దీనిపై విచారణ చేపట్టి చెర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. లేని పక్షంలో దీనిపై పోరాటం చేయడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా వుంది అని కోల్లు రవీంద్ర తెలియజేసారు.

## జిల్లాలో పాము కాటుకు గుర్రై ఎవరూ చనిపోకుండా వైద్య సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

మచిలీపట్నం, జులై 24: ప్రజాపాలన :జిల్లాలో పాము కాటుకు గుర్రై ఎవరూ చనిపోకుండా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డి ఆర్ ఓ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి వైద్య ఆరోగ్యం, జగనన్న సురక్ష, స్పందన జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాముకాటుకు గుర్రై ఎవరు కూడా చనిపోరాదని సూచించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పాముకాటు మందు అందుబాటులో ఉంచాలన్నారు.వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి పాముకాటుకు గుర్రైన వ్యక్తికి సకాలంలో సరైన వైద్యం చేసి ఆదుకోవాలని సూచించారు.అనంతరం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రులు ఫ్యామిలీ ఫిజీషియన్ల వద్ద పాముకాటు విరుగుడు (యాంటీ వీనం) మందు అందుబాటులో సిద్ధంగా ఉంచామన్నారు.పాముకాటుకు గుర్రైన వ్యక్తి ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే తక్షణమే అనుమతి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. వారికి చికిత్స చేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి అన్ని విధాల శిక్షణ ఇచ్చామన్నారు పాముకాటుకు గుర్రైన వ్యక్తులు కంగారు పడాల్సిన అవసరం ఏమీ లేదని సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యంత్రాంగం అన్ని విధాల వారిని ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.అవనిగడ్డ తదితర సముద్రతీర ప్రాంతాలు మడ అడవులు ఉన్న ప్రాంతాల్లో వీలైనంత ఎక్కువగా పాము కాటు విరుగుడు మందును అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ గీతా బాయి తదితర అధికారులు పాల్గొన్నారు.

## రామనాథం మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం



పర్చూరు, జూలై 24, ప్రజాపాలన : కారంచేడు గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, గోరంట్ల రామనాథం మృతి పట్ల, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. రామనాథం మృతి పట్ల, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మరణం చాలా బాధాకర మన్నారు. ఆయన మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. సామాజిక కార్యక్రమాలలో రామనాథం సేవలను కొనియాడారు. ఆయన కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించాలని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించారు.

# స్పందన కార్యక్రమం



మచిలీపట్నం, కలెక్టరేట్ జులై 24: ప్రజాపాలన : స్పందన అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సత్వరవే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఐ కిషోర్ లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి పలు ప్రాంతాల ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించారు. సంబంధిత అధికారులను పిలిపించి అర్జీల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అధికార యంత్రాంగం స్వీకరించిన అర్జీలలో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై వి బి రాజేంద్రప్రసాద్, ఉమ్మడి కృష్ణాజిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోలి వసంత కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీలకు కేటాయించిన 14, 15 వ ఆర్థిక సంఘాల నిధులు తమకు వెంటనే విడుదల చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. జిల్లాలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని వాటిని నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఫిర్యాదు చేశారు..పెడన మండలం నందిగం గ్రామ రైతులు పామర్తి కోటేశ్వరరావు పి నాగబాబు మాట్లాడుతూ తమకు 400 ఎకరాల పొలం ఉన్నదని తూర్పుగోదావరి జిల్లా భీమవరం వాస్తవ్యులు మురళీకృష్ణ బాబు మరికొందరు సరిహద్దు లో ఉన్న కొంత పొలం తీసుకుని చెరువు త్రవ్వి 10 అడుగుల కట్టపోస్తున్నారని దాంతో మురుగునీరు ఏ చిన్నపాటి వర్షం పడిన కాలువలు వచ్చిన పోకుండా పంట పొలాలు కుళ్లిపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన చెందుతూ తమకు న్యాయం చేయాలని విజ్ఞాపన పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజలు వివిధ ప్రాంతాల నుండి ఎంతో శ్రమకోర్చి వ్యయప్రయాసలతో జిల్లా కేంద్రానికి వస్తున్నారని స్పందన అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధతో సానుకూలంగా స్పందించి సకాలంలో పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ డ్వామా పిడిలు పిఎస్ఆర్ ప్రసాద్, జి వి సూర్యనారాయణ, డిపిఓ నాగేశ్వర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, డిఎస్ఓ పార్వతి, ముడా వీసి రాజ్యలక్ష్మి, డిఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, డీఈవో తెహరా సుల్తానా డి సి హెచ్ ఎస్ ఇందిరా దేవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ జగన్నాథరాజు, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు పంచాయతీరాజ్ ఎస్ ఈ విజయకుమారి, ఉద్యాన అధికారి జే. జ్యోతి, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు , తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మరియు అనుబంధ సంస్థలలో ఆర్యవైశ్యులకు పదవులు కేటాయించిన ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సాదు ప్రతాప్ కుమార్



కారంపూడి..జులై24..ప్రజాపాలన..ప్రతినిధి..పట్టణంలో ఈరోజు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ముఖ్య అతిధి గా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సాధు ప్రతాప్ అతిథులు స్టేట్ వాసవి సేవాదళ్ చైర్మన్ బిజినేపల్లి శరత్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు భవిరిశెట్టి రామారావు అధ్యక్షతన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో పదవులు కేటాయించారు ముందుగా అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో పూజలు నిర్వహించారు అనంతరం కళ్యాణ మండపంలో మీటింగ్ ఏర్పాటు చేశారు సభా వేదిక మీద మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెలుగురి శ్రీనివాసరావు, నగరేశ్వర స్వామి ధర్మకర్త మిత్తింటి సాంబశివరావు, జిల్లా వాసవి సేవాదళ్ ప్రధాన కార్యదర్శి గుండా వెంకట ఉమామహేశ్వరరావు, ట్రెజరర్ కొత్త మాసు రామ్మోహన్రావు వాసవి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు చీతిరాల వెంకట కోటేశ్వరరావు ఆసీనులై వ్యక్తులను ప్రసంగించారు.రాష్ట్ర ఆర్యవైశ్య విద్య కమిటీ చైర్మన్ భవిరిశెట్టి రామారావు, రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం కార్యదర్శి ఆత్మకూరి శివరామకృష్ణ, రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం ఈసీ మెంబర్ చలువాది మాధవరావు, రాష్ట్ర ఆర్యవైశ్య పబ్లిక్ రిలేషన్ కమిటీ వైస్ చైర్మన్ ముచ్చర్ల రామ కోటేశ్వరరావు ,రాష్ట్ర ఆర్యవైశ్య రాజకీయ కమిటీ వైస్ చైర్మన్ వెంకట నాగ సుబ్రహ్మణ్యం,రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ కమిటీ వైస్ చైర్మన్ సన్నిధి లక్ష్మీ వెంకట జగన్ మోహన్ రావు, రాష్ట్ర ఆర్యవైశ్య ప్రచార కమిటీ వైస్ చైర్మన్ గుండా వెంకట ఉమామహేశ్వరరావు, రాష్ట్ర ఆర్యవైశ్య వాణిజ్య విభాగం వైస్ చైర్మన్ సురె ఆంజనేయులు,రాష్ట్ర వాసవి సేవాదళ్ కమిటీ కార్యదర్శి కాసుల చలమయ్య,రాష్ట్ర వాసవి సేవాదళ్ కమిటీ ఉపాధ్యక్షులు వెంపటి రామాంజనేయులు ,జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షులు సముద్రాల సాయి, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఈసీ మెంబర్ సురే వెంకట నాగేశ్వరావు, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఈసీ నెంబర్ గజిబిల్లి సాయి చందు వీరందరికి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సాధు ప్రతాప్ స్టేట్ సేవా దళ్ బిజినేపల్లి శరత్ చేతుల మీదుగా అందరికీ నియామక పత్రాలు అందించి దృశ్యాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం సోదరులు ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15 వ తేదీ లోపు కాలువలు, డ్రైన్ల ప్రక్షాళన ఖచ్చితంగా జరగాలి: జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు



మచిలీపట్నం, కలెక్టరేట్ జులై 24: ప్రజాపాలన :జిల్లాలో పలు ప్రాంతాల్లోని పంటకాలవలు, డ్రెయిన్లలో గుర్రపు డెక్క తూడు పేరుకుపోయి అధ్వాన్నంగా మారడంతో పాటు సాగు నీటికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని, ఆగస్టు 15 వ తేదీ లోపు కాలువలు, డ్రైన్ల ప్రక్షాళన ఎట్టి పరిస్థితుల్లోనూ జరగాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం కలెక్టర్ ఛాంబర్ లో జల వనరుల శాఖ సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ సాగు నీటి పనులపై సంబందిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తూడు తొలగింపు పనులను జిల్లా మొత్తం ఒకేసారి చేపడితే ఫలితం ఉంటుందన్నారు. అరకోర పనుల వలన ఫలితం లేకపోగా స్పందన కార్యక్రమంలో ఫిర్యాదులు పలు ప్రాంతాల ప్రజల నుండి అందుతున్నాయని తెలిపారు. కాల్వల్లో గుర్రపు డెక్క తొలగించిన కొన్ని రోజులకే మళ్లీ వస్తుందని, కాల్వల్లో నీరు ఉండని సమయంలో గుర్రపు డెక్క, కిక్కిస, తూడు తొలగింపునకు శాశ్వత చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ అధికారులు కలెక్టర్కు వివరించారు. పంట కాల్వల్లో, డ్రెయినేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీరు, సాగునీరు, ఆక్వా, పరిశ్రమలు ఒక క్రమంలో నీటి విడుదల జరగాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో త్రాగు, సాగు నీరుకు ఇబ్బంది లేని విధంగా అవసరమైన చోట క్రాస్ బండ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.కాలువల ప్రక్షాళనకు సంబంధించి జరుగుతున్న పనులపై ఏ రోజుకా రోజు సమాచారాన్ని వాట్సప్ గ్రూపులో పొందుపరచాలని కలెక్టర్ సూచించారు. ఎన్ని పనులు జరిగాయి అనేది ఖచ్చితమైన నివేదిక అందులో తప్పక వివరించాలని ఇరిగేషన్ ఎస్ఈ కు సూచించారు. ట్రూ ప్రజెంటేషన్ ను సింపుల్ స్టేట్మెంట్లు గా అది ఉండాలన్నారు. ఈ సమావేశంలో విజయవాడ ఇరిగేషన్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ టి జే ఎం ప్రసాద్ బాబు,డ్రైనేజ్ ఈఇ వై. విజయలక్ష్మి, కృష్ణా సెంట్రల్ డివిజన్ పివిఆర్ కృష్ణారావు, ఇరిగేషన్, డ్రైనేజీ శాఖలకు చెందిన పలువురు డి ఇ లు అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ వ్యవసాయ పద్ధతుల్లో నైపుణ్యం సాధించిన రైతులను సన్మానించిన పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి




పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 24 (ప్రజా పాలన ప్రతినిధి,): ఉత్తమ వ్యవసాయ పద్ధతుల్లో నైపుణ్యం సాధించిన రైతులను సన్మానించిన పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తే టి. సోమవారం రైతుకు వందనం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి వ్యవసాయ, ఉద్యానవన మరియు ప్రకృతి వ్యవసాయ విభాగాలలో ఉత్తమ వ్యవసాయ పద్ధతులను అనుసరించి లాభదాయక వ్యవసాయంలో నైపుణ్యం సాధించిన పలువురు రైతులను ఘనంగా సన్మానించారు. కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్, మీడియా పాయింట్ వద్ద జిల్లా కలెక్టర్ సోమవారం ఆదర్శ రైతులను అభినందనలు తెలియజేసి, ఆయా శాఖల జిల్లా అధికారుల నేతృత్వంలో సన్మానించి ఆదర్శ రైతు ధృవీకరణ పత్రాలను అందజేశారు .ప్రకృతి వ్యవసాయ విధానంలో బొప్పాయి మరియు కూరగాయల పంటలకు రసాయన ఎరువులు, పురుగు మందులు లేకుండా కేవలం ఆవు పేడ ఆవు మొత్తం తో తయారు చేసిన ఘన జీవామృతం, జీవామృతం ఉపయోగిస్తూ వివిధ రకాల కషాయాలు, నీ మాస్త్రం, బ్రహ్మాస్త్రం మొదలైన కషాయాలు ఉపయోగించి తన పొలంలో ఆరోగ్యవంతమైన బొప్పాయి, టమోటో, మొదలయిన పండ్లు కూరగాయలు సాగు చేశారు.అమరావతి మండలం అత్తలూరు గ్రామ రైతు మేడ శివయ్య , మరియు వరి పంటలో అధిక దిగుబడులు సాధించిన దొడ్లేరు మండలం ఆవుల వారి పాలెం గ్రామ రైతు మేడిగం అంజిరెడ్డి, అమరావతి మండలం, ఎండ్రాయి గ్రామానికి చెందిన నందూరి నరేంద్ర వర్మ శనగలో 11 క్వింటాళ్ల దిగుబడి, శీలం సత్యాలు ప్రత్తిపంటలో 8.5 క్వింటాళ్ల దిగుబడిని సాధించారు.ఉద్యానవన పంటల లో టిష్యూ కల్చర్ అరటి లో అధిక దిగుబడులు సాధించిన పలువురు రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బి.జే బెన్నీ, జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రాజెక్టు మేనేజర్ కె. అమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కర్రీ రామచంద్ర రెడ్డికి జ్యోతుల నెహ్రూ పరామర్శ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 24: జగ్గంపేట కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఎస్ఆర్ బంక్, బిపిసిఎల్ బంకు అధినేత కర్రి రామచంద్రారెడ్డి (శ్రీనివాస్ రెడ్డి) తల్లి జయలక్ష్మి ఇటీవల మృతి చెందడంతో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అనపర్తి మండలం కొప్పవరం గ్రామం రామచంద్రారెడ్డి స్వగృహంలో కటి రామచంద్రారెడ్డి మాతృమూర్తి చిత్రపటానికి అంజలి ఘటించి వారి కుటుంబానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, టిడిపి సీనియర్ నాయకులు పాలచర్ల సత్యనారాయణ, ఏలేశ్వరం బదిరెడ్డి గోపి మాజీ సర్పంచ్ కర్రి వెంకటరామారెడ్డి, పెంటకోట మోహన్, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

**సంపాదకీయం**

**మంగళవారం 25, జులై 2023**

# ప్రపంచంపై ఆధిపత్యానికి కుతంత్రాలు !

నాటో తూర్పు దిశగా విస్తరించడమే ఉక్రెయిన్‌లో యుద్ధానికి మొదటి కారణంగా వుంది. జర్మనీ ఏకీకరణ తర్వాత నాటోను తూర్పు దిశగా విస్తరించబోమని ఇచ్చిన హామీ నుండి అమెరికా, పశ్చిమ దేశాలు వెనక్కి మళ్ళాయి. మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా, ఇండో-పసిఫిక్‌ప్రాంతంతో సహా ప్రపంచంలో ప్రతి భాగంలోనూ తమ వ్యూహాత్మక ప్రయోజనాల గురించి విల్నియస్ డిక్లరేషన్ మాట్లాడింది. లిథుయేనియా రాజధాని విల్నియస్‌లో ఇటీవల జరిగిన నాటో సదస్సు, అమెరికా నేతృత్వంలో పశ్చిమ దేశాల సైనిక కూటమి సరి కొత్త దాడి ప్రారంభించింది. ఉక్రెయిన్ యుద్ధం ఈ సదస్సులో కీలకాంశం అయినప్పటికీ, చివరగా జారీ చేసిన డిక్లరేషన్ మాత్రం ఆ అంశాన్ని మించి, యూరప్‌కు వెలుపల ఇతర ప్రాంతాల్లో తన ప్రయోజనాల గురించి పేర్కొంది. తద్వారా ప్రపంచ ఆధిపత్యాన్ని ఎలాగైనా కొనసాగించాలనే తన ఉద్దేశ్యాన్ని అది స్పష్టం చేసింది. గతేడాది మాడ్రిడ్‌లో జరిగిన సదస్సు డిక్లరేషన్‌లో పేర్కొన్నట్లుగా, భూ, వాయు, సముద్ర జలాల, సైబర్ స్పేస్ రంగాల్లో ఎదురయ్యే భద్రతాపరమైన ముప్పులకు సంబంధించి '360 డిగ్రీల వైఖరి' గురించి డాక్యుమెంట్ పేర్కొంటోంది. ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించినంత వరకు నాటో వినిపించిన గళం, దూకుడును పెంచేలా, పోరాటానికి సుముఖంగా వున్నామనేలా వుంది. అంతేకానీ శాంతి చర్చలకు గల అవకాశాల గురించి ఎలాంటి ప్రస్తావన లేదు. ఉక్రెయిన్ భూభాగాల నుండి రష్యా పూర్తిగా, బేషరతుగా వైదొలగాలన్నది శాంతికి ముందస్తు షరతుగా పేర్కొంది. ఉక్రెయిన్‌కు ఆయుధా లు, యుద్ధ పరికరాల సరఫరాలను పెద్ద ఎత్తున పెంచేందుకు నాటో సదస్సు విడిగా ఒక ఒప్పందంలో అంగీకరించింది. తక్షణమే నాటో సభ్యత్వం కావాలంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేస్తున్న డిమాండ్‌ను నాటో నేతలు అంగీకరించలేదు. దీనికి కూడా వ్యూహాత్మక ఎత్తుగడలు వున్నాయి. ఉక్రెయిన్‌కు నాటో సభ్యత్వం ఇచ్చినట్లైతే నాటో ఒప్పందంలోని ఆర్టికల్ 5 అమల్లోకి వస్తుంది. అంటే అమెరికా, ఇతర నాటో సభ్య దేశాలు ప్రత్యక్షంగా రష్యాతో యుద్ధానికి దిగినట్లే అవుతుంది. ప్రస్తుతం నాటో కూటమిలోకి పరోక్షంగా వచ్చినట్లేనంటూ డిక్లరేషన్ ఉక్రెయిన్‌కు హామీ ఇచ్చింది. "నాటో కూటమితో రాజకీయంగా విలీనమైనట్లేనని, పరస్పరం సహకరించుకోవడం మరింత పెరుగుతోందని" డిక్లరేషన్ పేర్కొంది. ఒకపక్క నాటో దేశాలు అందించే అత్యంత అధునాతనమైన ఆయుధాల సాయంతో నిలకడగా అలా పోరు సల్పుతూనే, మరోపక్క యుద్ధం కారణంగా జరిగే విధ్వంసం, వినాశనం భారాన్ని మాత్రం ఉక్రెయిన్ భరించే పరిస్థితి నెలకొనాలని అమెరికా కోరుకుంటోంది. ఫిన్లాండ్‌ను కొత్త సభ్యురాలిగా తీసుకున్నారు. టర్కీ తన అభ్యంతరాన్ని ఉపసంహరించుకోవడంతో స్వీడన్ చేరికకు మార్గం సుగమమైంది. ఈ రెండు దేశాల చేరికతో, రష్యాతో భూ సరిహద్దులు రెట్టింపు కన్నా పెరిగాయి. తూర్పు యూరప్ అంతటా మోహరించిన బలగాలు, ఆయుధాల వివరాలను పేర్కొంటూ ఒక డాక్యుమెంట్‌ను నాటో సదస్సు ఆమోదించింది. అలాగే నాటో సత్వర ప్రతిస్పందనా బలగాల సంఖ్యను 40 వేల నుండి మూడు లక్షల మంది సైనికులకు పెంచాలన్న ప్రణాళికకు కూడా ఆమోదముద్ర వేసింది. ఆ రకంగా, రష్యా చుట్టుపక్కల సరిహద్దులను నాటో బలగాలతో చుట్టుముట్టడం చాలా వేగంగా పెరిగింది. ఇలా నాటో తూర్పు దిశగా విస్తరించడమే ఉక్రెయిన్‌లో యుద్ధానికి మొదటి కారణంగా వుంది. జర్మనీ ఏకీకరణ తర్వాత నాటోను తూర్పు దిశగా విస్తరించబోమని ఇచ్చిన హామీ నుండి అమెరికా, పశ్చిమ దేశాలు వెనక్కి మళ్ళాయి. మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా, ఇండో-పసిఫిక్ ప్రాంతంతో సహా ప్రపంచంలో ప్రతి భాగంలోనూ తమ వ్యూహాత్మక ప్రయోజనాల గురించి విల్నియస్ డిక్లరేషన్ మాట్లాడింది. ఆ రకంగా, గుత్తాధిపత్యం కోసం...తన ప్రపంచ ప్రణాళికకు ద్రోహం చేసింది. డిక్లరేషన్‌లో కీలకంగా దృష్టి పెట్టిన మరో అంశం చైనా. "అంతర్జాతీయంగా తన ప్రభావాన్ని, అధికారాన్ని పెంచుకు నేందుకు, విస్తృత స్థాయిలో రాజకీయ, ఆర్థిక, సైనిక సాధనాలు ఉపయోగిస్తోందంటూ" చైనాపై ఆరోపణలు చేసింది. "హానికరమైన హైబ్రిడ్, సైబర్ కార్యకలాపాలతో నాటో భద్రతను దెబ్బతీస్తోందని, కీలకమైన సాంకేతిక రంగాలను, ముఖ్యమైన మౌలిక సదుపాయాలను, వ్యూహాత్మక పరికరాలను, సరఫరా మార్పులను నియంత్రించడానికి ప్రయత్నిస్తోందంటూ ఆరోపణలు చేసింది. ప్రపంచ దేశాలపై అమెరికా గుత్తాధిపత్యాన్ని కొనసాగించేందుకు రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పాటు చేసుకున్న యంత్రాంగాలు-నిబంధనల ఆధారిత అంతర్జాతీయ వ్యవస్థ-ను ఉల్లంఘిస్తోందంటూ చైనాపై ఆరోపణలు చేసింది. విల్నియస్ సదస్సులో క్వాడ్, అకస్ దేశాల రాజకీయ నేతల భాగస్వామ్యాన్ని చూసిన చైనాను ఈ రకంగా లక్ష్యంగా చేసుకుంది. ఈ సదస్సుకు జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ప్రధానులు, దక్షిణ కొరియా అధ్యక్షుడు హాజరయ్యారు. చైనాను ఎదుర్కొనడానికి, ఏకాకిని చేయడానికి తూర్పు ప్రాంతంలో నాటోను సృష్టించాలని అమెరికా ఆశిస్తోంది. క్వాడ్ సభ్యురాలైనప్పటికీ భారత్ ఈ సదస్సులో పాల్గొనలేదు. ప్రాథమికంగా ఉక్రెయిన్ యుద్ధాన్ని, రష్యాను విల్నియస్ సదస్సు ఎదుర్కొనాల్సి వున్నందున, తన తటస్థ వైఖరిని దృష్టిలో వుంచుకుని భారత్ ఈ సదస్సుకు హాజరు కాలేకపోయింది. అయితే, పశ్చిమ దేశాల కూటమి అనుసరిస్తున్న ఇండో-పసిఫిక్ వ్యూహాన్ని నాటో సదస్సు అంచనా వేస్తోంది. ఈ ఇండో పసిఫిక్ వ్యూహంలో ఇప్పటికే భారత్ పూర్తిగా రంగంలోకి దిగింది. పెరుగుతున్న సైనికీకరణను, అమెరికా, దాని మిత్రపక్షాల దూకుడును నాటో సదస్సు స్పష్టంగా తెలిపింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత సైన్యం ఉపసంహరణకు దిగిన జర్మనీ, జపాన్‌లు రెండూ తిరిగి ఆయుధాలను సమకూర్చుకునే పంథాను ఇప్పుడు అనుసరిస్తున్నాయి. సైనిక పాటవాన్ని సమకూర్చు కుంటున్నాయి. ఉక్రెయిన్ సాయుధ బలగాల ప్రతి దాడిలో పెద్దగా పురోగతి లేకపోయినప్పటికీ ఉక్రెయిన్‌లో యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆశిస్తున్నారు. యూరప్‌పై తన గుత్తాధిపత్యాన్ని మరింత సంఘటితం చేసుకోవాలన్న అమెరికా ఆకాంక్షకు, చైనాతో జరగబోయే పోరాటంలో వారందరినీ కూడగట్టేందుకు ఈ సుదీర్ఘ యుద్ధం, అనుగుణంగా వుంటుంది. ఈ నేపథ్యంలోనే, అమెరికా దుందుడుకు ప్రణాళికలను మోడీ ప్రభుత్వం మరింతగా అంగీకరించడాన్ని చూడాల్సి వుంటుంది.

# కుటిల రాజకీయాలతోనే మణిపూర్ మంటలు

బాధ్యులెవరైనా కఠిన చర్యలు తీసుకుంటామని గర్జించినవారు తమ అనుంగు ముఖ్యమంత్రిని మాత్రం ముట్టుకోరు, రాజీనామాకు ఆదేశించరు. మే 4న జరిగిన ఈ దారుణంపై మే 14న ఎఫ్ఐఆర్ నమోదైతే ఇంతకాలం ఏ గుడ్డి గుర్రానికి పళ్లు తోముతున్నారని నిలదీయరు. ఇవన్నీ చేయకపోవడం ఒకటి, ఈ వీడియో ఇంతకాలం తర్వాత ఇప్పుడే రావడంలో కుట్ర వుందని ఆరోపిస్తారు. గతంలో జరిగిన మరికొన్ని అఘాయిత్యాలతో పోటీ పెట్టి మాట్లాడతారు. చర్చలు జరిపిస్తారు, వ్యాసాలు రాయిస్తారు. జరిగిందాన్ని కప్పిపుచ్చడానికి, తీవ్రత తగ్గించడానికి సకల శక్తియుక్తులూ వెచ్చిస్తారు. అందుకే ఇది డబుల్ హిపోక్రసీ. రెట్టింపు వంచన. ఘనమైన మోడీ గారికి ఈ సమస్య పట్టించుకోవాలనే ఆలోచనే లేకుండా పోయింది. ప్రతిపక్షాలు ఆందోళన, ఆగ్రహం వెలిబుచ్చుతున్నా చీమ కుట్టినట్టు లేకపోయింది. మణిపూర్ నుంచి బిజెపి తరపున రెండు ప్రతినిధి బృందాలు, ప్రతిపక్షాల తరపున ఒక బృందం ఆయనను కలుసుకోవడానికి ఢిల్లీలో నిరీక్షిస్తుంటే ఆయన మాత్రం అమెరికాలో భుజకీర్తులందుకుంటున్నారు. అమెరికా, ఫ్రాన్స్ వంటి దేశాలలోనూ యూరోపియన్ పార్లమెంటులోనూ మణిపూర్ పరిస్థితిపై తీర్మానాలు చేస్తుంటే పట్టించుకోలేదు సరికదా చర్చ కూడా చేయకుండా మన పార్లమెంటును వాయిదా వేయించారు ! కనుక మణిపూర్ పుత్రికలంటూ ఆయన మాట్లాడటాన్ని మొసలి కన్నీరు కన్నా మోడీ కన్నీరు అంటే చాలదా ? ఇటీవలి చరిత్రలో ఎన్నడూ లేనంతగా మణిపూర్ దురంతం దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. కార్ వాషింగ్ వర్క్‌షాప్‌లో పని చేసుకుని బతికే ఇద్దరు ఆదివాసి యువతులను వివస్త్రలను చేసి వెంటాడి మానప్రాణాలు బలిగొంటున్న బీభత్స దృశ్యం జాతిని కలచివేసింది. ఘోరకలి జరిగాక రెండున్నర నెలలకు ఈ వీడియోలు బయిటకు వచ్చినా ఇంత ఆగ్రహావేదనలు ప్రజ్వరిల్లాయంటే జరిగింది ఎంత దారుణమో, వాస్తవ పరిస్థితి మరెంత ఘాతుకంగా వుందోననే సందేహం ప్రతివారిలో కలిగింది. దానికదే విషయం బహిర్గతమయ్యే వరకూ తెలియనట్టే ప్రవర్తిస్తున్న డబుల్ డబ్బా పాలకులకు ఘోర పరాభవం ఎదురైంది. మొన్ననే ఎన్‌డిఏ విస్తృత సమావేశంలో గజమాల వేయించుకుని సూక్తులు వినిపించిన విశ్వగురు ప్రధాని మోడీ బోనులో నిలబడాల్సి వచ్చింది. అయితే అలాంటి పరాభవాలు పట్టించుకునే ఘటం కాదు గనక పార్లమెంటు సమావేశాల సందర్భంగా చేసిన అనివార్య వ్యాఖ్యలలో ఆయన ఈ తప్పుకు దేశంలోని వంద కోట్లమంది ప్రజలదీ బాధ్యత అన్నట్టు మాట్లాడేశారు. దేశం, సమాజం సిగ్గుపడాలన్నారు. విశ్వగురుగా గజమాల వేయించుకోవడానికి నమో నమో కీర్తనలతో ఊరేగడానికి తాను, అమానుషానికి మాత్రం అందరిదీ బాధ్యత! ఇంతకన్నా విడ్డూరమైన, విపరీతమైన విషయం మరొకటి వుంటుందా? కాని బిజెపి మోడీ పాలనల్లో అదే భారతీయ వాస్తవం.

**చర్చకే దిక్కు లేదు, చర్య ఎక్కడ**

మణిపూర్ లోనూ ఢిల్లీ లోనూ పాలించేది అక్షరాలా వారు చెప్పే డబుల్ ఇంజన్ సర్కార్. ఆపైన ఈశాన్య రాష్ట్రాలకు బిజెపి తరపున బాధ్యుడూ, మంత్రిగా ఈ శాఖకు బాధ్యుడు కూడా తన కుడి భుజమైన హోంమంత్రి అమిత్‌షా నే. మణిపూర్ పాలకుడైన బీరేన్ సింగ్ సరేసరి. అయినాసరే దేశ ప్రజలు వంద కోట్ల మంది సిగ్గు పడాలిగాని ఈ ఇద్దరు ముగ్గురు మనుషులు ఈషణ్మాత్రం సిగ్గుపడినట్టు కనిపించరు. తమకు నచ్చని రాష్ట్రాలలో చీమ చిటుక్కుమంటే ట్వీట్లు పెట్టి ఫీట్లు చేసే సంఘ పరివార్ పెద్దలెవరూ స్పందించరు. నూతన పార్లమెంటు భవనం ముందు ఈ ఘోర వార్తపై స్పందిస్తూ మణిపూర్ పుత్రికలకు జరిగిన ఘోరం పట్ల ప్రతివారూ విచారిస్తున్నారని, కారకులెవరైనా వదలిపెట్టే ప్రసక్తి లేదని గంభీర ప్రకటన చేసిన ప్రధాని ఆ సభలోనే ఈ సమస్యపై చర్చకు హాజరు కారు. సమగ్ర చర్చ కాకుండా స్వల్ప వ్యవధితో సరిపెడతామంటారు. బాధ్యులెవరైనా కఠిన చర్యలు తీసుకుంటామని గర్జించినవారు




తమ అనుంగు ముఖ్యమంత్రిని మాత్రం ముట్టుకోరు, రాజీనామాకు ఆదేశించరు. మే 4న జరిగిన ఈ దారుణంపై మే 14న ఎఫ్ఐఆర్ నమోదైతే ఇంతకాలం ఏ గుడ్డి గుర్రానికి పళ్లు తోముతున్నారని నిలదీయరు. ఇవన్నీ చేయకపోవడం ఒకటి, ఈ వీడియో ఇంతకాలం తర్వాత ఇప్పుడే రావడంలో కుట్ర వుందని ఆరోపిస్తారు. గతంలో జరిగిన మరికొన్ని అఘాయిత్యాలతో పోటీ పెట్టి మాట్లాడతారు. చర్చలు జరిపిస్తారు, వ్యాసాలు రాయిస్తారు. జరిగిందాన్ని కప్పిపుచ్చడానికి, తీవ్రత తగ్గించడానికి సకల శక్తియుక్తులూ వెచ్చిస్తారు. అందుకే ఇది డబుల్ హిపోక్రసీ. రెట్టింపు వంచన. టెలిగ్రాఫ్ పత్రిక 79 మొసళ్ల కార్టూన్ వేసి ఆ పైన మోడీ విచారాన్ని పెట్టింది. ఎందుకంటే నవ వర్ష నమో పాలన తర్వాత వీటికి తేలిగ్గా లోబడిపోయే స్థితిలో దేశ ప్రజలు లేరు.

**కాషాయ వ్యూహాల కరాళ ఫలితమే**

ఈశాన్య రాష్ట్రాలు కూడా తమ ప్రాబల్యంలోకి రావడం మోడీ మహత్తులలో ఒకటని చెప్పుకునే బిజెపి అందుకు అనుసరించిన ఎత్తులు, జిత్తుల పర్యవసానమే ఈశాన్య జ్వాలలు. గుర్తు చేసుకుంటే కొంతకాలం కిందట అస్సాం, అరుణాచల్ ప్రదేశ్‌ల మధ్య సరిహద్దు వివాదం ప్రజ్వరిల్లడం ఎవరూ మర్చిపోలేదు. నిరంతరం తన మాటలతో వివాదాలు సృష్టించే అస్సాం ముఖ్యమంత్రి హిమంత్ విశ్వ శర్మ పరిష్కారానికి ఏమీ చేసింది లేదు ఎగదోయడం తప్ప. తర్వాత మేఘాలయ తోనూ ఇదే తరహా ఘర్షణ చెలరేగి ఆరుగురు చనిపోయారు. ఇవి అస్సాం నుంచి విడదీయబడిన రాష్ట్రాలు కావడం గుర్తుంచుకోదగింది. ఎందుకంటే 1950లో రాజ్యాంగం అమలులోకి వచ్చినపుడు ఈశాన్యాన మణిపూర్, త్రిపుర మాత్రమే కేంద్రపాలిత ప్రాంతాలుగా వుండేవి. 1954లో అరుణాచల్ ప్రదేశ్, 1963లో నాగాలాండ్, 1969లో మేఘాలయ, 1972లో మిజోరాం అస్సాం నుంచి విడదీసి ఏర్పాటు చేసినవే. మొదటి నుంచి వున్న మణిపూర్, త్రిపుర 1972లో పూర్తి రాష్ట్రాలయ్యాయి. ఈశాన్య ప్రాంతం నేరుగా బ్రిటిష్ వారి పాలనలో ఎన్నడూ లేదు. వారు కావాలనే చైనాకూ తమకూ మధ్య ఒక విడుపు లాగా దాన్ని అట్టిపెట్టారు. అక్కడ అనేక జాతులు, ఉపజాతుల గిరిజనులు ఆదివాసులు జీవించేవారు. నాగా, కుకీ, మిసో తదితర తెగలు ఉపజాతులు అలాంటివే. గిరిజనులలో క్రైస్తవ మిషనరీల ప్రభావం కూడా ఎక్కువే. మణిపూర్ మైదాన ప్రాంతాలలో మైతేయిలు వుంటారు. కుకీలు మూలవాసులైనప్పటికీ రాజకీయ వ్యవస్థలో మైతేయిల ప్రాబల్యమే ఎక్కువ. ఈ చిన్న రాష్ట్రంలో మొత్తం 36 తెగలు, ఉపజాతుల వారు వుంటారంటే సమస్య అర్థమవుతుంది. మైతేయిలు ఇంఫాల్ లోయలో వుంటూ హిందూ మతాన్ని సనామహి అనే స్థానిక విశ్వాసాలను ఆచరిస్తారు. కుకీలు, నాగాలు అత్యధికంగా క్రైస్తవ మతానుయాయులు. ఈ తెగలు, ఉపజాతుల మధ్య స్వార్థ రాజకీయ శక్తులు పట్టించుకోని కేంద్రం కారణంగా నిరంతర ఘర్షణలు, తిరుగుబాట్లు జరుగుతూ వచ్చాయి. అందులో నాగా, కుకీల తగాదాలు ప్రధానమైనవి. 2017లో బిజెపి అధికారంలోకి రావడంతో ఆరెస్సెస్ రంగంలోకి దిగి హిందూ విశ్వాసాలు గల మైతేయిలను క్రైస్తవాన్ని అనుసరించే కుకీలకు వ్యతిరేకంగా కూడగట్టింది. దాంతో ఇది మత వివాదంలా కూడా మారిపోయింది.

**ఎఫ్ఐఆర్ తెలియదా ?**

పొరుగునే వున్న మయన్మార్‌లో 2021లో సైనిక నియంతృత్వం అధికారం కైవశం చేసుకున్నాక దాడి తట్టుకోలేక వేలాది మంది చిన్ శరణార్థులు వచ్చిపడటంతో పరిస్థితి మరింత దిగజారింది. వీరు కూడా కుకీ లే. మిజోరాం, మణిపూర్‌ల లోని కుకీలు వారిని ఆహ్వానించి ఆశ్రయమిచ్చారు. కాని మోడీ ప్రభుత్వం వారికి ఆశ్రయం నిరాకరించి అక్రమ చొరబాటుదారులుగా ప్రకటించింది. ఇదే సమయంలో బీరేన్ సింగ్ ప్రభుత్వం రిజర్వు అడవుల నుంచి కుకీలను భారీ ఎత్తున తొలగించడం మొదలెట్టింది. అడవులలో మాదక ద్రవ్యాల పంటలను నాశనం చేసేందుకు దాడి కూడా గిరిజనులను దూరం చేసింది. కుకీలు అక్రమ చొరబాటుదారులని ప్రచారం చేసే తీవ్రవాద మైతేయి వర్గాలకు ఆరెస్సెస్ వత్తాసునిచ్చింది. అస్సాం ముఖ్యమంత్రి శర్మ, బిజెపి ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్ ఆ ప్రాంతంలో పని చేస్తున్న కాలంలోనే కుకీ తీవ్రవాద సంస్థ యుకెఎల్‌ఎఫ్ (యునైటెడ్ కుకీ లిబరేషన్ ఫ్రంట్)తో సంబంధం పెట్టుకుని నిధులు సమకూర్చినట్టు తర్వాత వెల్లడైంది. ఇందుకు ప్రతిగా వారు 2017 లోనూ 2019 లోనూ బిజెపి కి ఎన్నికల్లో మద్దతునిచ్చారు. ఈ విషయం బయిటకు వచ్చాక ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌కు మైతేయిలలో కూడా మద్దతు లేకుండా పోయింది. తమ సమస్యలకు మూలకారణంగా భావించిన ఆయనను కుకీలు ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే వున్నారు. బిజెపి లోనే వున్న పదిమంది కుకీ ఎంఎల్‌ఎలు ప్రత్యేక పాలనా విభాగం కావాలని ఆందోళన మొదలెట్టారు. ఇప్పుడు మనం చూస్తున్న కల్లోలం వెనక ఇంత లోతైన నేపథ్యముందని గుర్తుంచుకోవాలి. పులి మీద పుట్రలా ఈ పరిస్థితులలో మైతేయిలను కూడా గిరిజనులుగా పరిగణించాలని మార్చి 27న మణిపూర్ హైకోర్టు తీర్పు చెప్పడం, దానికి అభ్యంతరం లేదని బీరేన్ సింగ్ హడావుడిగా ప్రకటించడంతో ఈ ఘర్షణలు పరాకాష్టకు చేరాయి. ఈ క్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోకపోగా కుటిల వ్యూహంతో మరింత రగలడానికి కారణమైనాయి. మే 4వ తేదీ మహిళలపై ఘోర కలి వీడియో జులై 20న బయిటకు వచ్చినప్పటికీ నిజానికి రాష్ట్ర ప్రభుత్వానికి పోలీసులకు ఈ విషయాలు తెలియవని కాదు. మే రెండవ వారంలోనే వారు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ఎఫ్ఐఆర్ నమోదు జరిగాయి. మే 29న అమిత్‌షా అక్కడ పర్యటించి వచ్చారు. ఇక ఘనమైన మోడీ గారికి ఈ సమస్య పట్టించుకోవాలనే ఆలోచనే లేకుండా పోయింది. ప్రతిపక్షాలు ఆందోళన, ఆగ్రహం వెలిబుచ్చుతున్నా చీమ కుట్టినట్టు లేకపోయింది. మణిపూర్ నుంచి బిజెపి తరపున రెండు ప్రతినిధి బృందాలు, ప్రతిపక్షాల తరపున ఒక బృందం ఆయనను కలుసుకోవడానికి ఢిల్లీలో నిరీక్షిస్తుంటే ఆయన మాత్రం అమెరికాలో భుజకీర్తులందుకుంటున్నారు. అమెరికా, ఫ్రాన్స్ వంటి దేశాలలోనూ యూరోపియన్ పార్లమెంటులోనూ మణిపూర్ పరిస్థితిపై తీర్మానాలు చేస్తుంటే పట్టించుకోలేదు సరికదా చర్చ కూడా చేయకుండా మన పార్లమెంటును వాయిదా వేయించారు! కనుక మణిపూర్ పుత్రికలంటూ ఆయన మాట్లాడటాన్ని మొసలి కన్నీరు కన్నా మోడీ కన్నీరు అంటే చాలదా ?

**జరగాల్సిందేమిటి ?**

మాట్లాడితే వీర జవాన్లు, దేశభక్తి అంటూ ఊదరగొట్టే కేంద్ర పాలకులు కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న సైనికుని భార్యకు ఈ దుర్గతి పడితే స్పందించకపోవడాన్ని ఏమంటాం? మే 4 రాత్రి దుష్ట మూకలు వేల సంఖ్యలో ఆ గ్రామాన్ని చుట్టుముట్టి కుకీ కుటుంబాలను తరిమేయడమే గాక ఇద్దరు యువతుల బట్టలూడదీయించి మృగాల్లా హింసిస్తూ ఈడ్చుకు పోయారు. ఒకరి తర్వాత ఒకరు అత్యాచారానికి పాల్పడ్డారు. వాళ్లను కాపాడేందుకు వెళ్లిన వారిని చంపేశారు. రక్తసిక్తమైన శరీరంతో ఆ అభాగ్యురాళ్లు ఇద్దరినీ తీసుకుని వారు ఫిర్యాదు చేయడానికి పోలీసు స్టేషన్‌కు చేరుకుంటే పరిధి సమస్య వచ్చింది. దాన్ని మరో స్టేషన్‌కు బదలాయించారు. ఇంత జరిగినా ఏ చర్య తీసుకున్నది లేదు, ఇంటర్‌నెట్ సెన్సార్ వుంది గనక బయిటకు రాలేదు. ఈ లోగా మహిళా కమిషన్‌కు, ముఖ్యమంత్రికి ఫిర్యాదు వెళ్లినా స్పందన లేదు. వందల సంఖ్యలో ఇలాంటివి వస్తుంటే ఏదని చూస్తామన్నది వారి అహంకారపూరితమైన జవాబు. ఇంకా ఆ ముఖ్యమంత్రిని ముట్టుకోని కేంద్రాన్ని ఏమనాలి? ఈ విషయంలో ముందే జోక్యం చేసుకుని తీవ్రంగా ఖండించిన సిజెఐ డి.వై.చంద్రచూడ్ ప్రభుత్వం చర్య తీసుకోకుంటే తాము రంగంలోకి దిగాల్సి వస్తుందన్నారు. అత్యున్నత న్యాయమూర్తి స్పందనకూ ప్రభుత్వాధినేత స్పందనకూ తేడా కనిపిస్తూనే వుంది. వాస్తవానికి రాని స్పందనకోసం వ్యవధి ఇవ్వడం కంటే సుప్రీంకోర్టు వెంటనే రంగంలోకి దిగి చర్య తీసుకోవడం చాలా మంచిది. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ తక్షణం గద్దె దిగాలి. ఇప్పటికీ బయిటకు రాని ఘోరాలు మరెన్ని వున్నాయో ప్రత్యేకంగా దర్యాప్తు చేసేందుకు ఒక కమిటీని నియమించాలి. బాధితుల రక్షణ కోసం తక్షణం కేంద్రం రంగంలోకి దిగాలి.

# మానం మంటగలిసిన దేశంలో ...

బహిరంగంగా
దేహాలను దిగంబరంగా
ఊరేగించిన ఉన్మాదుల రాజ్యమిది
విలువలు, వలువలై
ఆత్మాభిమానం అమ్ముడుబోయిన
ఆటవిక కబోదుల్లున్న
దుర్మార్గపు కాషాయ కాలమిది
నువ్వు సిగ్గుపడకు తల్లీ...
ఎక్కడ పుడితేనేం... ఎవ్వరికి పుడితేనేం...
నీ మర్మస్థలం వారికి జన్మ స్థానం
చట్టాల్ని ఏ చూరులో చుట్టారో
అర్థం కాని అయోమయం...!
అధికారం, అహంకారం
ఏ ఏసీల్లో నిదురబోయిందో అని
సామాన్యుని ఆక్రోశం...
మానం మంటగలిసిన దేశంలో
మనిషిగా ఎటు వెళ్తున్నామో
తెలియని అనిశ్చితి
పాలకులూ కళ్ళు తెరవండి



దేశ, మాన ప్రాణాలను కాపాడండి..!

**మహబూబ్ బాషా చిల్లెం**

## అంగన్వాడీలకు కనీస వేతనం 26000 ఇవ్వాలి: ఏఐటీయూసీ డిమాండ్



నూజివీడు, జూలై 24, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ అంగనవాడి వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్ కార్యాలయం స్పందన కార్యక్రమంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నూజివీడు ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చాట్ల పుల్లారావు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతన చట్టం ప్రకారం 26,000 రూపాయల జీతం ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీని ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ అమలకు అంగన్వాడీలకు టీఏ, డీఏలు రెగ్యులర్ గా చెల్లించాలని, అంగన్వాడీలకు రకరకాల యాప్లను తీసుకువచ్చి వారి మీద పనిభారం పెంచారని, దీనిని తగ్గించాలి, అంగన్వాడి సెంటర్లను బలోపేతం చేయడానికి నిధులను రాష్ట్ర ప్రభుత్వం పెంచాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నెట్ సౌకర్యం ఫోన్లకు అందుబాటులో లేకపోవడంలో అంగన్వాడీలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని, అందుకని ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని, పేస్ యాప్ ను రద్దు చేయాలన్నారు. పర్యవేక్షణ పేరుతో వేధింపులను ఆపాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల వరకు ఇవ్వాలి, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలి, సీనియార్టీ ప్రకారం వేతనాలను ఇవ్వాలన్నారు. సూపర్వైజర్ పోస్టులకు వయోపరిమితిని తొలగించి, హెల్పర్ల ప్రమోషన్ కు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని కోరారు. ప్రమోషన్ లల్లో రాజకీయ జోక్యం ఉండకూడదని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రొంపిచర్ల క్రిస్టియనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహం తనిఖీ చేసిన ఎస్ఐ చంటి బాబు



ఆగిరిపల్లి, జులై 24 ,ప్రజా పాలన (ప్రతినిధి): ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు, నూజివీడు డిఎస్పి ఈ అశోక్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో, నూజివీడు రూరల్ సీఐ అంకబాబు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఆగిరిపల్లి ఎస్సై నంబూరి చంటిబాబు మండల కేంద్రమైన ఆగిరిపల్లి లో ఉన్న సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి మరియు భద్రతాపరమైన అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా ఎస్ఐ విద్యార్థినిలతో వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, బాలికలకు హాస్టల్ నందు గాని, స్కూల్ నందు కానీ ఎటువంటి ఇబ్బంది ఉన్నా, వెంటనే మహిళా పోలీసులకు కానీ, పోలీస్ స్టేషన్ కు గాని తెలియచేయాలని తెలిపారు. పోలీస్ రక్షణ చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని, బాగా చదువుకుని మంచి మార్కులు తెచ్చుకోవాలని,మంచి ఉద్యోగాలు చేయాలని , కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని వివరించారు. హాస్టల్ వార్డెన్ ను అడిగి విద్యార్థులు సురక్షితమైన ప్రదేశంలోని నిద్రిస్తున్నారా లేదా అని, ఆహారం ఏ విధంగా ఉంది అని, డైనింగ్ హాల్ ఏ విధంగా ఉంది అని, అన్నిరకాల వివరాలు సేకరించారు. ఏ అవసరం వచ్చినా తనకు కాల్ చేయాలని తన ఫోన్ నంబర్ బాలికలకు ఇచ్చారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఆసక్తిగా ఎస్ఐ చంటిబాబు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తివిర్య నాయక్, మహిళా కానిస్టేబుల్, ఆగిరిపల్లి మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న స్వచ్ఛభారత కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేయాలి: ఏఐటీయూసి డిమాండ్

నూజివీడు, జూలై 24, ప్రజాపాలన ప్రతినిధి: స్వచ్ఛభారత కార్మికుల



సమస్యలు పరిష్కరించాలని నూజివీడు సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేసి అనంతరం సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ గ్రామపంచాయతీ, స్వచ్ఛభారత్ కార్మికుల 12 నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే విడుదల చేయాలని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన 680 జి.ఓ ప్రకారం 10,000 రూపాయల జీతాలు వెంటనే అమలు చేయాలి, స్వచ్ఛభారత కార్మికులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, వీరికి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి, వీరికి రెగ్యులర్ గా నెల నెల జీతాలు విడుదల చేయాలన్నారు. అంతే కాకుండా వారికి కావలసిన పరికరాలు అందించాలి, మెడికల్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ కార్మికులు ముల్లంగి రాంబాబు, బర్రె శ్రీను, పులిపాక తిరుపతయ్య, గోవాడ రాజు, శేఖర్, జయరాజు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మమూరు కాలువలో గుర్రపుడెక్కను తక్షణమే తొలగించాలి

**తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి**
**సీజన్ ప్రారంభమైనా మరమ్మత్తులు చేయకపోవడందారుణం**
**చివరి భూములకు సాగునీరు అందించాలి**



పర్చూరు, జూలై 24, ప్రజాపాలన : పర్చూరు నియోజక వర్గం, చినగంజాం మండల పరిధిలోని, కొమ్మమూరు కాలువలో గుర్రపుడెక్కను తొలగించి, ఖరీఫ్ సీజన్ లో రైతులకు సాగునీరు, సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్య క్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ఏలూరి చినగంజాం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, కొమ్మమూరు కాల్వల్లో పేరుకున్న గుర్రపుడెక్క, నీటిపారుదలకు అవరోధంగా మారిందని చెప్పినా, అధికా రులు పట్టించుకోవడం లేదని, ఎమ్మెల్యే ఏలూరి ఎదుట వాపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నగంజాం మండల పరిధిలో ని కొమ్మమూరు కాలువ కింద, రైతాంగం 15 వేల ఎకరాలలో, వరిపంట సాగు చేస్తున్నారని, మాగాణి రైతులు సాగుకు సమాయత్తమవుతు న్నారని, చివర భూములకు సాగునీరు వచ్చే పరిస్థితి లేదని, ఆవేదన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం కాలవ మరమ్మత్తులు చేపట్టకపో వడం వల్ల, రైతుల ఆందోళన చెందుతున్నారని ఎమ్మెల్యే ఏలూరి ఆరోపించారు. మండల రైతాంగం ఆధారపడి ఉన్న కొమ్మమూరు కాలువ తూ టుకాడ, గుర్రపుడెక్కతో నిండి ఉన్నాయని, దీంతో రైతాంగంలో అయోమయ పరిస్థితి నెలకొందన్నారు. ఖరీఫ్ సాగు కోసం ఇప్పటికే పలువురు రైతులు, వరి నారుమడులు పెంచుతున్నారని పేర్కొన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, ప్రతి ఏడాది కాలువల్లో గుర్రపు డెక్కను తొలగించి,చివరి భూములకు సాగునీరు అందేలా చర్యలు తీసుకున్నామని ఆయన గుర్తు చేశారు. కానీ ఈ ప్రభుత్వం వ్యవసాయ సీజన్ ప్రారం భమైనా, కాలువ మరమ్మత్తులు,గుర్రపుడెక్క తొలగింపునకు చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. అధికార యంత్రాంగం తక్షణమే స్పందిం చి తూటుకాడ, గుర్రపు డెక్కను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాలువలో పెరిగిన గుర్రపుడెక్క, ఇతర తీగ మొక్కలను తొలగిం చి, చిన్నగంజాం మండలంలోని మున్నవారిపాలెం, ఉప్పుగుండూరు,నీలాయపాలెం,పెదగంజాం,రాజుబంగారుపాలెం గ్రామాల్లో, చివరి భూము లకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్యే ఏలూరి అధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు.

## పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శివన్నారాయణ**
**వృద్ధాశ్రమంలో వృద్ధులకు, డైలీ యూసేజ్ కిట్ ల పంపిణీ**



చీరాల, జూలై 24, ప్రజాపాలన : గతంలోలా, పేద ప్రజలకు, ప్రత్యేకించి విద్యార్థులకు మెరుగైన సేవలను, రోటరీ ద్వారా అందించాలని, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శివన్నారాయణ పిలుపునిచ్చారు. చీరాల రోటరీ కమ్యూనిటీ హాల్ లో, రోటరీ క్లబ్ క్షీరపురి, చీరాల 2023-24 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాస్ట్ రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ శివన్నారాయణ పాల్గొని, నూతన ప్రెసిడెంట్ నన్నపనేని రామకృష్ణ, కార్యదర్శి నాగమల్లేశ్వరరావు, కోశాధికారి వంశీకృష్ణ, కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయిం చారు. నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ, గతంలోలా, రోటరీ సేవలను మరింత మెరుగుగా చీరాల ప్రజలకు అందించాలని, పేదవారి జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు, రోటేరియన్స్ అందరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. నూతన ప్రెసిడెంట్,కార్యదర్శులు నన్నపనేని రామకృష్ణ, నాగమల్లేశ్వరరావు లు మాట్లాడుతూ, క్లబ్ సభ్యుల సమిష్టి సహకారంతో, మరిన్ని సేవా కార్యక్రమాలను, రోటరీ క్లబ్ ద్వారా చీరాల, పరిసర ప్రాంత ప్రజలకు అందిస్తామన్నారు. అనంతరం జాగర్లమూడి పద్మావతి మహిళామండలిలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు, డైలీ యూసేజ్ కిట్ లను, ముఖ్యఅతిథిగా హాజరైన పాస్ట్ గవర్నర్ శివన్నారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాలలో వ్యవస్థాపక అధ్యక్షులు అడ్డగడ మల్లిఖార్జునరావు, అసిస్టెంట్ గవర్నర్ దోగుపర్తి వెంకటసురేష్, బండారుపల్లి హేమంత్కుమార్, డాక్టర్ విజయ్కుమార్, రావి వెంకట రమణ, జాగర్లమూడి అనిల్బాబు, హనుమంతరావు, యం.ఈ.ఓ.సుబ్రహ్మణ్యం, పాండురంగారావు, గోవిందరాజు, వెంకట్ రెడ్డి, డాక్టర్ రవి తేజ, యం.వి.మాస్టర్, చీరాల, ఇంకొల్లు, పర్చూరు, బాపట్ల, వేటపాలెం రోటరీ క్లబ్ ల మెంబర్స్ పాల్గొన్నారు.

## తహసీల్దార్ ప్రభాకరరావు అంకితభావం ప్రశంసనీయం

**వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి**
**జగనన్న సురక్ష సేవలందించడంలో, రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలవటమే నిదర్శనం**
**8200 సర్వీసులను అందజేసి, రికార్డ్ సాధించటం స్ఫూర్తిదాయకం**



చీరాల, జూలై 24, ప్రజాపాలన : తహసీల్దార్ ప్రభాకరరావు అంకితభావం ప్రశంసనీయమని, దానికి నిదర్శనమే చీరాల మండల పరిధి లోని, కావూరివారిపాలెం సచివాలయం, జగనన్న సురక్ష సేవలందించడంలో, రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవటమేనని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. చీరాల మండలం కావూరివారిపాలెం పంచాయతీలో జరిగిన "జగనన్న సురక్ష" కార్యక్రమంలో, చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ, కావూరివారిపాలెం సచివాలయం వారు, 8200 సర్వీసులను అందజేసి, రికార్డ్ సాధించటం స్ఫూర్తిదాయక మన్నారు. ఎమ్మార్వో ప్రభాకరరావు స్వీయ పర్యవేక్షణ, ప్రోత్సాహంతో సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ సమిష్టిగా కృషి చేయడంతో, కావూరి వారిపాలెం సచివాలయం, రాష్ట్ర స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. ఇంతటి ఘనవిజయానికి కీలక పాత్ర పోషించి, జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న, తహసీల్దార్ ప్రభాకరరావును అభినందించి, అత్యంత ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డితో పాటు, వైసిపి నాయకులు పిట్టు నాగిరెడ్డి, మేడిబోయిన రత్నారెడ్డి, కావూరి యదలారెడ్డి తది తరులు, తహసీల్దార్ ప్రభాకరరావుకి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సన్మానించారు.

## జగన్ పాలన ఓ సువర్ణ అధ్యాయం
## చీరాల ఎమ్మెల్యే కరణం.బలరామకృష్ణమూర్తి



చీరాల,జూలై 24, ప్రజాపాలన : దేశంలోని మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా, పేద, బడుగు, బలహీన వర్గాలందరికీ సంక్షేమ పథ కాలను అందజే స్తూ, ఎంతో అనుభవం ఉన్న వానిలా, జగన్ చేస్తున్న పాలన ఓ సువర్ణ అధ్యాయమని, చీరా ల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణ మూర్తి ప్రశంసించారు. చీరాల మున్సిపల్ పరిధిలోని, మరియమ్మ పేట గ్రామసచివాలయం పరిధిలో జరిగిన, జగనన్న సురక్ష కార్యక్ర మంలో, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కరణం.బలరామకృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామ్ మాట్లాడు తూ, మరియ మ్మపేటలో నూత న సిమెంట్ రోడ్ల నిర్మాణం, డ్రై న్స్, ఎలక్ట్రికల్స్ స్తంభాల ఏర్పా టు చేయడం, స్మశాన వాటిక వెనుక ఉన్న మురికి కాలువ ను పూడ్చడం, అలాగే పార్క్ డెవ లప్మెంట్ తదితర అభివృద్ధి పనులను, పూర్తి చేయడం సంతృప్తి నిచ్చిందన్నారు. భవిష్యత్ లో మరింత మెరు గైన అభివృద్ధి పనులను చేసేందుకు, ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. సచివాలయం పరిధి లో 1047 మందికి, సర్టిఫికెట్లు మంజూరు చేయగా, వాటిని అధికారులు, ఎమ్మెల్యే చేతుల మీదుగా, నాయకులతో కలిసి, దరఖాస్తు దారులకు అందజేశా రు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మునిసిపల్ డి.ఇ.ఐసయ్య, సల్లూరి అనిల్, వాసిమల్ల రత్నం, బొలపల్లి అనిల్, జంగా ప్రేమ్ కుమార్, కంపా అరుణ్, మునిసిపల్ కౌన్సిలర్స్, వార్డు ఇంచార్జీలు, సచివాలయ కన్వీ నర్లు, జేసీఎస్ మండల కన్వీన ర్లు, వార్డు వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్లో జరుగుతున్న దాడులపై కేంద్రం చర్యలు తీసుకోవాలి: పలు పార్టీల నాయకులు



గుడివాడ : మణిపూర్లో జరుగుతున్న అల్లర్లను అరికట్టి శాంతిభద్రతలు నెలకొనెల కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు పార్టీల నేతలు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక అంబేద్కర్ భవనంలో మణిపూర్లో జరుగుతున్న అల్లర్లపై పొంగులేటి జయరాజు ఆధ్వర్యంలో రాజకీయపార్టీల, దళిత సంఘుల, పాస్టరలతో కలసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల ముందు తలదించుకునే విధంగా మణిపూర్లో సంఘటనలు జరుగుతున్నాయన్నారు. మణిపూర్లో గిరిజన తెగలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా చూడలన్నారు. ఈ నెల 27వ తేదీన పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించాలని తీర్మనించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు మండలి హనుమంతరావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్బాబు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్సిపి రెడ్డి, టిడిపి నాయకులు కంచర్ల సుధాకర్, గుత్తా చంటి, వైసిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, దళిత సంఘాల నాయకులు, పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్లో జరుగుతున్న మరణకాండపై పై కేంద్రం చర్యలు తీసుకోవాలి : ఇండియన్ దళిత్ జర్నలిస్ట్ నాయకులు



మణిపూర్లో జరుగుతున్న హింసాత్మక సంఘటనలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని ఇండియన్ దళిత్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్డివో పద్మావతికి విన్నతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యానియన్ నాయకుడు దారం ఉపేంద్ర మాట్లాడుతూ మణిపూర్లో క్రిస్టియన్ మైనారిటీ వర్గాలకు చెందిన కుకీ తెగల వారిపై ప్రత్యర్థులు చేస్తున్న మారణ కాండపై కేంద్ర, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించడం, పాశవికంగా అఘాయిత్యాలకు పాల్పడటం యావత్ భారతదేశం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆటవిక చర్యలకు దిగుతున్న వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## పార్లమెంట్లో విపక్షాల ఆందోళన..!

(మొదటి పేజీ తరువాయి)

సజావుగా సాగేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కాంగ్రెస్కు చెందిన జైరాం రమేశ్, భారత రాష్ట్ర సమితి నేత కేకే కేశవరావు, బిజూ జనతాదళ్ (బీజేడీ)కి చెందిన సస్మిత్ పాత్ర, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి చెందిన రాఘవ్ చద్దా, సభా నాయకుడు పీయూష్ గోయల్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి సహా పలువురు నేతలు హాజరయ్యారు. ఇదిలా ఉండగా.. ఈ నెల 20న పార్లమెంట్ సమావేశాలు మొదలుకాగా.. అప్పటి నుంచి పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలుగుతున్నది. సోమవారం లోక్సభలో ప్రతిపక్ష నేతలు తమ డిమాండ్లపై ప్లకార్డులు ప్రదర్శించి నినాదాలు చేశారు. అయితే, ఆగస్టు 11న సమావేశాలు ముగియనుండగా.. పలు బిల్లులను ఆమోదించుకునేందుకు ప్రభుత్వం యోచిస్తున్నది.

## జ్ఞానవాపి మసీదు కేసు

**ఎఎస్ఐ సర్వేపై స్టేటస్కో విధించిన సుప్రీంకోర్టు**



న్యూఢిల్లీ : జ్ఞానవాపి మసీదులో ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (పురావస్తు శాఖ – ఎఎస్ఐ) చేపడుతున్న సర్వేపై సోమవారం సుప్రీంకోర్టు స్టే విధించింది. జులై 26 (బుధవారం) సాయంత్రం ఐదు గంటల వరకు యథాతథ స్థితిని కొనసాగించాలని ధర్మాసనం ఆదేశించింది. ఎఎస్ఐ సర్వేపై యథాతథ స్థితి ముగిసేలోపు మసీదు మేనేజ్మెంట్ కమిటీ కేసుపై విచారణ చేపట్టాలని హైకోర్టుని ఆదేశించింది. దీంతో అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించడానికి మసీదు కమిటీకి ఊరటనిచ్చినట్లైంది. మసీదు పశ్చిమ గోడపై ఎఎస్ఐ ఇప్పటికే త్రవ్వకం ప్రారంభించిందని మసీదు కమిటీ పేర్కొంది. వారణాసి కోర్టు తీర్పుపై స్టే విధించాలని, జులై 21న ఇచ్చిన ఉత్తర్వులపై అప్పీలు తమకు సమయం ఇవ్వాలని కోరారు. దీంతో మసీదు స్థలంలో ఎలాంటి ఆక్రమణ పనులు చేపట్టవద్దని ఎఎస్ఐకి సూచించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ను ఆదేశించింది.

## వ్యాపారులపై ఎమ్మెల్యే కక్ష సాధింపు చర్యలు



నరసాపురం, జూలై 24 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలో ఆక్రమణలను తొలగించాలనుకుంటే ముందుగా గోదావరి పరివాహక ప్రాంతంలో అక్రమంగా నిర్మించిన స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఇంటిని, మార్కెట్ కూడలిలో అడ్డంగా నిర్మించిన వైయస్సార్ విగ్రహాన్ని తొలగించాలని నరసాపురం మాజీ శాసనసభ్యులు బండారు మాధవనాయుడు డిమాండ్ చేశారు. మార్కెట్టులోని షాపు యజమానులపై ఎమ్మెల్యే ముదునూరి కక్ష సాధింపు చర్యలపై బండారు మాధవ నాయుడు మండిపడ్డారు. స్థానిక స్టీమర్ రోడ్డులో డ్రైన్ నిర్మాణం పేరిట షాపు యజమానులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అవసరం లేకున్నా 2 నుండి 6 అడుగులవరకు షాపుల లోపలివరకు మార్కింగ్ వేశారని స్థానిక వ్యాపారులు సోమవారం ఆయన వద్ద వాపోయారు. దీనిపై స్పందించిన మాధవనాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే వెళ్ళేప్పుడు వచ్చేప్పుడు ఆయనను ఎవరూ పట్టించుకోకపోవడంతో వారిపై కక్ష గట్టి డ్రైను నిర్మాణం పేరిట షాపు యజమానులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. షాపుల యజమానులకు కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా షాపులను ఎలా తొలగిస్తారని ఆయన ప్రశ్నించారు. దీనిపై ప్రశ్నించినా మున్సిపల్ అధికారులు సరైన సమాధానం ఇవ్వడంలేదని టౌన్ ప్లానింగ్ అధికారి లేకుండా కమిషనర్ ఎలా మార్కింగ్ చేశారో చెప్పాలని అధికారులు చేసింది సరైనదైతే ఉదయం నుండి స్టీమర్ రోడ్డులో ఒక్క అధికారి కూడా వచ్చి ఎందుకు సమాధానం చెప్పలేకపోయారని మాధవనాయుడు ప్రశ్నించారు. హద్దు రాళ్ళను తొలగించి రెండు మూడు అడుగుల లోపలకు డ్రైను నిర్మాణం చేస్తున్నారని వ్యాపారస్తులు మొత్తుకున్నా అధికారులు పట్టించుకోకుండా డ్రైను నిర్మాణం చేపడుతున్నారని ఎమ్మెల్యే అండతో ప్రభుత్వ యంత్రాంగం ప్రజలపై దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఈ సందర్భంగా మాధవ నాయుడు ధ్వజమెత్తారు.

## సమస్యలు పరిష్కరించలేని ఎమ్మెల్యే ఉండి ఏం లాభం?

**కలెక్టర్ కు వినతి పత్రం అందించిన వర్ల కుమార్ రాజా...**



పామర్రు/మచిలీపట్నం, జూలై 24: ప్రజాపాలన :ఎమ్మెల్యే కైలే అనిల్ పనితీరుపై వర్ల కుమార్ రాజా మండిపాటు రోడ్లపై గుంతలో ప్రజలు అవస్థలు పడుతున్నారు. రోడ్లపై మురుగు చేరి, ఆ మురుగు ఇళ్లలోకి చేరి జనాలు అష్టకష్టాలు పడుతున్నారు. ఇలా నియోజకవర్గం మొత్తం సమస్యలతో సతమతమవుతుంటే.. ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేని ఎమ్మెల్యే అనిల్ ఉంటే ఎంత.. లేకుంటే ఎంత అని పామర్రు టీడీపీ ఇంఛార్జి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పెదమద్దాలి గ్రామంలోని అంబేద్కర్ కాలనీ వాసుల సమస్యల్ని పరిష్కరించాలంటూ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఓట్లు దండుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజలు పడుతున్న అవస్థల పరిష్కారంపై లేదా అని ప్రశ్నించారు. ఓట్లు దండుకుని సమస్యలు పరిష్కరించని ఎమ్మెల్యే గ్రామంలోకి రావొద్దంటూ ప్రజలు బ్యానర్ పెట్టారంటే.. ఎమ్మెల్యే అనిల్ పనితీరు ఎలా ఉందో అర్థమవుతోంది. ఎమ్మెల్యే అనిల్ కి ఏమాత్రం సిగ్గున్నా, మానం మర్యాద ఉన్నా రాజీనామా చేయాలి. 9 నెలల క్రితం వినతిపత్రం అందించినా ఫలితం లేకపోవడంతో మరోసారి స్పందనలో వినతిపత్రం అందించాను. ఇప్పుడైనా కలెక్టర్ సమస్యల పరిష్కారం పట్ల దృష్టి పెట్టాలని కోరారు.

## మొగల్తూరులో మహిళాశక్తి కార్యక్రమం



మొగల్తూరు, జులై 24 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళాశక్తి కార్యక్రమాన్ని సోమవారం నరసాపురం నియోజకవర్గం మొగల్తూరు మండలంలోని ముత్యాలపల్లి మోడి గ్రామంలో నిర్వహించారు. నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు తదితరులు పాల్గొని గ్రామంలోని ఇంటింటికి వెళ్లి తెదేపా అధినేత చంద్రబాబునాయుడు మహానాడులో మహిళల కొరకు ప్రకటించిన మహాశక్తి పథకాన్ని ప్రజలకు వివరించారు. మహిళల అభ్యున్నతితో పాటు అన్ని వర్గాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని రానున్న ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అబ్జర్వర్ గుత్తుల సాయి, మొగల్తూరు మండల మహిళ అధ్యక్షురాలు బొక్కా వెంకటలక్ష్మి, మహిళా నేతలు పాల దుర్గాభవాని, గుడాల సునీత, యూనిస్ బేగం, తిరుమాని శశిదేవి, బోరా చిన్నాయమ్మ, బర్రె రామలక్ష్మి, కొలచన పద్మ, బస్వాని నాగవేణి, బొక్కా లక్ష్మణరావు, బొక్కా చక్రవర్తి, బొక్కా సత్యనారాయణ, దొంగ సత్యనారాయణ, కొల్లాటి పెంటయ్య, కొల్లాటి మూలాస్వామి, పెద్దసింగు నాగేశ్వరరావు, పాల రాంబాబు, పెచ్చెట్టి నాగేశ్వరరావు, బస్వాని ఏడుకొండలు, డొల్ల రత్నంరాజు, పంపన భగవాన్, బంధన నరసింహస్వామి, బొక్కా నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని డివిజన్ లో నర్సింగ్ ఒకేషనల్ నేషనల్ కాలేజీ పై చర్యలు తీసుకోవాలి: డి యస్ యఫ్



అధోని ప్రజపాలన ప్రతినిధి :ఆదోని డివిజన్ లో నర్సింగ్ ఒకేషనల్ నేషనల్ కాలేజీ పై చర్యలు తీసుకోవాలి అలాగే కాలేజీ కు పేరు లేకున్నా కళాశాల నడుపుతున్న నర్సింగ్ కాలేజ్ డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ DSF ,PDSO ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ సార్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. కాలేజ్ పై తక్షణమే విద్య అధికారులతో విచారణా జరిపి తాగిన చర్యలు తీసుకుంటాం సాబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ sir మాట్లాడుతు ధర్నా ను ఉద్దేశించి DSF రాష్ట్ర నాయకుడు మల్లికార్జున పిడిఎస్ఓ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ dsf జిల్లా ఉపాధ్యక్షుడు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ ఆదోనిలో నర్సింగ్ ఒకేషనల్ నేషనల్ కాలేజీ లో ఫీజుల దందాకు అడ్డు లేకుండా పోతుంది GNM,ANM కోర్స్ చదవాలి అంటే 60000. రూపాయిలు ఫీజ్ కట్టాలి ఫీజు చెల్లించిన కూడా చదువుకోవడానికి విద్యార్థులకు సరైన సదుపాయాలు లేవు ప్రాక్టికల్స్ చేయాలంటే కర్నూల్ కి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది సౌకర్యాలు లేకున్నా కూడా ఏ విధంగా అంత ఫీజు వసూలు చేస్తున్నారని డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ డిఎస్ఎఫ్ పిడిఎస్ఓ విద్యార్థి సంఘంగా అడుగుతున్నాము ఇంత జరుగుతున్నాకూడా విద్యా అధికారులు పటించుకొకపోవడం దారుణం మరియు కళాశాలలో ఏమైనా ఫీజుల గురించి కని సమస్యలు గురించి మాట్లాడాలి అంటే కరస్పాండెంట్ కర్నూలులో ఉన్న పరిస్థితి ఏర్పడుతుంది కేవలం కళాశాల లాభదేవాల కోసమే నడుపుతున్న పరిస్థితి ఆదోనిలో ఏర్పడింది కావున ఇప్పటికైనా విద్యాధికారులు తక్షణమే ఒకేషనల్ నర్సింగ్ నేషనల్ కళాశాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అలాగే సబ్ కలెక్టర్ సార్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది తక్షణమే నేషనల్ ఒకేషనల్ నర్సింగ్ కాలేజీ పై విచారణ జరిపిస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది లేనియెడల DSF అధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు మాట్లాడడం జరిగింది ఈ సమావేశంలో డిఎస్ఎఫ్ నాయకులు డి ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ ఉదయ్ కుమార్ డివిజన్ అధ్యక్షుడు సురేష్ మండలాధ్యక్షుడు గౌతం సూరి అభిషేక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అన్ని వర్గాల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జూలై 24 (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణంలోని మెంటేవారితోటలో రూ 15 లక్షలతో నిర్మించనున్న ముస్లిం షాదిఖానాకు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యతనిచ్చి వారిని అభివృద్ధి చేసేదిశగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని అన్నారు. ముస్లిం, మైనార్టీ వర్గాలకు రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముస్లిం, మైనార్టీలు కోరిన చోట షాదీ ఖానాలను నిర్మిస్తున్నారని దీనిలో భాగంగానే పట్టణంలో షాదిఖానాను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అంటే ప్రజలని ప్రజలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి భావించి నవరత్న పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలను అందించే విషయంలో కులమతాలకు తావు లేకుండా రాజకీయ పార్టీలతో పని లేకుండా కేవలం అర్హతను ప్రామాణికంగా చేసుకుని సంక్షేమ పథకాలను అందిస్తున్న తమ ప్రభుత్వంపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు విశ్వసించరని ఆ విషయాన్ని వారు తెలుసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా చేసుకుని పాలన అందిస్తున్న ముఖ్యమంత్రికి ప్రజల మద్దతు పూర్తిగా ఉందని దీనిలో ఎటువంటి సందేహం లేదని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నూర్ బాషా వేట మాంసం వ్యాపార వర్తక సంఘం అధ్యక్షులు షేక్ మందూ హుస్సేన్ , సనావుద్దీన్ , షేక్ అహ్మద్, మస్తాన్ వలీ, మహబూబ్, భీమవరం ముస్లిం, మైనారిటీ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ రబ్బాని, కరీముల్లా, షేక్ సుల్తాన్, ఎండి సందని, నిజాముద్దీన్, మసుద్దీన్, షేక్ అహ్మద్, ఏఎం సి చైర్మన్ కోటిపల్లి బాబు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, మావుళ్ళమ్మ కమిటీ చైర్మన్ మానేపల్లి నాగన్న బాబు, మాజీ కౌన్సిలర్ పాలవెల్లిమంగ, అల్లూరి రాజేష్, నాగవల్లి, కానుబోయిన వెంకటరమణ, నారిన సత్యనారాయణ, తోట రామకృష్ణ, ముద్దే మధు, సమతం తాతాజీ, రామిశెట్టి జయసూర్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించండి



భీమవరం, జూలై 24 (ప్రజాపాలన ప్రతినిధి) :పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక జీవీఆర్ కళ్యాణ మండపంలో పార్టీ శ్రేణులతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2019 ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో ఈ నాలుగేళ్ల కాలంలో 98 శాతానికి పైగా అమలు చేయడం జరిగిందని ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. భీమవరం నియోజకవర్గంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధిని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. నవరత్న పథకాలతో అరులైన ప్రతి కుటుంబానికి లక్ష నుండి 5 లక్షల వరకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనపట్ల ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారని అయితే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ప్రజలకు మేలు జరగకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఇటీవల రాజమండ్రిలో జరిగిన మహానాడులో చంద్రబాబు నెరవేరని హామీలను మరోసారి ప్రకటించి ప్రజలను మోసం చేసేందుకు బస్సుయాత్రలను చేపట్టారని విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వంలో పేదలకు ఒక్క సెంటు స్థలం కూడా ఇవ్వలేదని విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వలేదని, ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేశారని, రుణమాఫీ పేరుతో డ్వాక్రా మహిళలను, రైతులను మోసం చేశారని, ఉద్యోగాలు పేరుతో నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. ప్రజలను మోసం చేసిన ఇటువంటి చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ జతకట్టి రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ప్రజల్లోకి వస్తున్న నేపథ్యంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కుట్రలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సూచించారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నర్సింహరాజు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, జె సిఎస్ కన్వీనర్లు మానుకొండ ప్రదీప్, చెల్లబోయిన సూర్య ప్రకాష్, నల్లం రాంబాబు, గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు, కోమటి రాంబాబు, జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడె యుగంధర్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సభాపతి, మావుళ్ళమ్మ దేవస్థాన పాలకమండలి చైర్మన్ మానేపల్లి నాగన్నబాబు, కొట్టి కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## కీసర బ్రిడ్జి వద్ద మునేరు వరద ప్రవాహం



కంచికచర్ల జూలై 24 ప్రజాపాలన ప్రతినిధి: బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో రెండు రోజుల కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో ఎడ తెరిపి లేకుండా వర్షం కురిపిస్తుంది. ఆదివారం రాత్రి నుండి తెరపి ఇవ్వకుండా జల్లులు కురుస్తూనే ఉంది. సోమవారం సాయంత్రం 5 వరకు కంచికచర్ల మండ లం లో 10.2 మిల్లీమీటర్ల వీరులపాడు మండలం లో 15.20 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న జల్లులకు రోడ్లు జలమయమ య్యాయి. జనం బయటకు రావటానికి ఇబ్బందులు పడ్డారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వైరా, కట్టెలేరు, మునేరు వరద ప్రవాహం చేరింది. మండ లంలోని కీసర సమీపంలో బ్రిడ్జి వద్ద మునేరు వరద ప్రవాహం సోమవారం 8 వేల క్యూసెక్కులు నీరు కృ ష్ణానది లో కలిసినట్లు సీ డబ్ల్యూ సి అధికారులు తె లిపారు. నాలుగు రోజులుగా మున్నేరు కు వరద రా వటంతో తీర గ్రామాల్లో మెట్ట, మాగాణి పంటలకు నీ రందుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నా రు. ఇదిలా ఉ ండగా నాలుగు రోజులుగా కురుస్తున్న జల్లుల వల్ల మెట్ట, మాగాణి పంటలకు ఆశాజనకంగా ఉంటుందని రైతులు అంటున్నారు.

## జగ్గంపేట వైసిపి సీటు చింతలపూడి వైపు మొగ్గు

**బీసీ సామాజికవర్గానికి .అభివృద్ధికి చోటు**



జగ్గంపేట జులై 24 ప్రజా పాలన: జగ్గంపేట నియోజకవర్గంలో గడిచిన కొద్ది నెలలుగా అధికార వైఎస్సార్‌సీపీ పార్టీలో సిట్టింగ్ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు మాజీ మంత్రి తోట నరసింహం మధ్య ప్రచ్ఛన్న యుద్ధం చినికి చినికి గాలివానలా మారింది అధిష్టానానికి తలనొప్పిగా మారింది. దీంతో అధిష్టానం ఇప్పుడు సామాజిక సమీకరణాల ప్రకారం విద్యావేత్త, ప్రముఖ న్యాయవాది, సమాజ సేవకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి గారితో నడిచి ప్రస్తుతం వై.యస్.ఆర్.సి.పి పార్టీలో నిరంతరం బడుగు బలహీన వర్గాల కోసం శ్రమిస్తూ ప్రజలలో మమేకమై ఉన్న వ్యక్తి మన చింతలపూడి రమేష్‌బాబుకి, జగ్గంపేట, వైఎస్సార్సీపీ పార్టీ టికెట్ ఇవ్వడానికి అధిష్టానం సుముఖంగా ఉన్నారు, పార్టీ సర్వేలో కూడా వీరి పేరే ప్రధానంగా వినిపిస్తోంది. కాగా గత 61 సంవత్సరాలుగా ఏయొక్క రాజకీయ పార్టీ కూడా జగ్గంపేట నియోజకవర్గం 'బీసీ'లకు సీట్ ఇచ్చి ఉండలేదనే నినాదాన్ని నియోజికవర్గం, మరియు కాకినాడ జిల్లాలోనే ప్రథమంగా వినిపించిన వ్యక్తి మన రమేష్‌బాబు.ముఖ్యంగా గోకవరం మండలం జగ్గంపేట నియోజకవర్గంలో విలీనమైన తర్వాత, గోకవరం మండలం నుంచి రమేష్ బాబు రావడంతో మండలంలోని మరియు నియోజకవర్గంలోని ప్రజలందరూ అతనివైపు మొగ్గు చూపు చూపుతున్నారు. కావున "మన ఫ్రెండ్లీ ఎమ్మెల్యే ప్రజాదర్బార్" అనే నినాదంతో వచ్చిన చింతలపూడి రమేష్ బాబు గారికి సీట్ కేటాయింపుతో పాటు, గెలుపు తథ్యం అనే నినాదం నియోజకవర్గంలో ఉన్న ప్రజలంతా అనుకుంటున్నారు.

## అన్నా క్యాంటీన్ ద్వారా పేదవారి ఆకలి తీర్చడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

**జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్**



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 24: పేదవాడి ఆకలి తీర్చడమే ధ్యేయంగా అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక కాకినాడ రోడ్ లోగల ఎన్టీఆర్ స్మారకమందిరం కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం సుదూర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే పేదవారికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ సోమవారం కిర్లంపూడి మండల టిడిపి నాయకులు తూము కుమార్ ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన భోజనాలను రాష్ట్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నదానం పంపిణీ చేశారు. ఎన్టీఆర్ ఆశయం ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలని దాన్ని నిజం చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ రద్దు చేసిన ఈ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేందుకు జగ్గంపేటలో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహ వద్ద ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారి శెట్టి భద్రం, వేములకొండ జోగారావు, బోండా రాజేష్, రాష్ట్ర మైనార్టీ విభాగం సెక్రెటరీ ఎండి కాజా, మండపాక అప్పన్న దొర, సాంబత్తుల చంద్రశేఖర్, కోడూరి రమేష్, మారిశెట్టి గంగ, ప్రేమ స్వరూప్ బుజ్జి, పంపన బోయిన అప్పాజీ, కొండ్రోతు కృష్ణ, దేగల సత్తిబాబు, మారిశెట్టి రాధా, నాగిరెడ్డి అనిల్, కొత్త నాగ పండు, వానశెట్టి శ్రీను,, గొర్ల వీరబాబు,, ముక్కా పాలు, సాంబత్తుల రాజేష్, బాబు, పురం శెట్టి వీరబాబు, కేసు బోయిన నాగేశ్వరరావు(చిన్ని) సాంబేరపువెంకటేశ్వరరావు, బండారు సతీష్, సత్తిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# గుర్రం జాషువా 52వ వర్ధంతి



గుంటూరు జులై 24 ప్రజాపాలన ప్రతినిధి: గుంటూరు నగరంలో నగరంపాలెం SBI ఎదురుగా వున్న జాషువా విగ్రహం వద్ద నవయుగ కవి చక్రవర్తి, మహా కవి స్వర్గీయ గుర్రం జాషువా గారి 52వ వర్ధంతి సందర్భంగా జాషువా విగ్రహానికి పూల మాల వేసి మహాకవికి ఘనంగా నివాళులర్పించిన జాషువా కళాపీఠం చైర్మన్ , మాజీ మంత్రి, గుంటూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ డొక్కా మాణిక్య వరప్రసాద్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు శ్రీ అంబటి రాంబాబు , గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ నిమ్మకాయల రాజనారాయణ మరియు మాదిగ జన సేవాసమితి కార్యవర్గ సభ్యులు మరియు జాషువా అభిమానులు పాల్గొని జయప్రదం చేశారు.

# జగనన్న వల్లే నా కల నెరవేరింది

**తొలి ఇల్లు అందుకున్న ఈపూరి జీవరత్నం భావోద్వేగం**
**లబ్ధిదారు కుటుంబానికి ఇంటి పట్టా అందచేసిన జగన్**
**తన మెడలోని కండువా తీసి లబ్ధిదారుల కూతురి మెడలో కప్పిన సీఎం జగన్**



పల్నాడు జిల్లా బ్యూరో. నరసరావుపేట. జూలై 24 (ప్రజాపాలన ప్రతినిధి. ): అక్కచెల్లెమ్మల సొంతింటి కల సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేసింది. ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమం పండుగలా సాగుతోంది. సొంతింటి కల నెరవేరుతుండడంతో బస్సుల్లో కృష్ణాయపాలెంకు లబ్ధిదారులు తరలివచ్చారు. అంతకు ముందు దివంగత మహానేత వైఎస్సార్, జననేత వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. పేదరికంపై యుద్ధం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆ సమరంలో పెత్తందారులనే శత్రువులు ఎన్ని ఆంటకాలు కల్పిస్తున్నా మొక్కవోని సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో అమరావతిలో ఇళ్ల నిర్మాణానికి సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు . గుంటూరు జిల్లా కృష్ణాయపాలెంలో పర్యటించి సీఆర్డీఏ జోన్‌లో పేదల ఇళ్ల కోసం చేపట్టిన నిర్మాణాలకు స్వయంగా భూమి పూజ నిర్వహించి తొలి ఇంటి పట్టా పత్రాలను అందించారు. సీఆర్డీఏలో పూర్తైన తొలి ఇల్లు కృష్ణాయపాలెంకు చెందిన ఈప .

# జులై 25న విద్యా సంస్థల బందును జయప్రదం చేయండి



యెమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి :ఎమ్మిగనూరు నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ,విద్యార్థులు సహకరించి బంద్ లో పాల్గొనాలని పిలుపునిచ్చిన.... జిల్లా అధ్యక్షులు పోతులపాడు నాగరాజు ..ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నాగరాజు రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని జగన్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించిందని విద్యాదీవెన విడుదల చేయకపోవడంతో చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని, కళాశాలలకు వెళ్ళలేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే విద్యా దీవెన విడుదల చేయాలని అలాగే సాంఘిక సంక్షేమ ఎస్సీ ఎస్టీ బీసీ వస్తి గృహాల్లో విద్యార్థులకు మెస్ , కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని మూడు నాలుగు ఐదు తరగతుల విలీన ప్రక్రియను నిలుపుదల చేయాలని ,జీవో నంబర్ 77 రద్దు చేయాలని కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు దోపిడీని అరికట్టాలని, 9605 ఏకోపాధ్య పాఠశాలలో మెగా డిఎస్సి నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని , ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించి, విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు మంజూరు చేయాలని డిగ్రీ విధానంలో మేజర్ ,మైనర్ సబ్జెక్టు విధానాన్ని విరమించుకోవాలని ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఖాళీ ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలనిఅరికట్టాలని తదితర డిమాండ్స్ సాధనకై జరుగుతున్న బందును జయప్రదం చేయాలని విద్యాసంస్థల యజమాన్యాలకు విద్యార్థులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమలRVF నియోజకవర్గ నాయకులు రామాంజినీ , బోయ స్వామి మహేష్, భీమశేఖర్ ,మొదలైన వారు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల వాడకంపై విద్యార్థులకు అవగాహన సదస్సులో ఏసీబీ జనార్ధన్ నాయుడు సిఐ హనీష్

నందిగామ జూలై 24 ప్రజా పాలన ప్రతినిధి: మాదకద్రవ్యాల వాడకం పై విద్యార్థులకు ఏసీపి జ నార్దన్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక చైతన్య ఏసీ క ళాశాల క్యాంపస్ లో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు ఈ సదస్సులో భాగంగా ఆయన మాట్లా డుతూమాదక ద్రవ్యాలకు బానిసై విద్యార్థులు బంగా రు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారునేటి యువ త మాదకద్రవ్యాలకు వెంటనే ఆకర్షణకి లోనై చెడు వ్యసనాలకు బానిసలై బంగారు లాంటి జీవితాన్ని నా శనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారుసీఐ హనీష్ మాట్లాడుతూమీ తల్లిదండ్రులు మిమ్మల్ని చ దివించడానికి ఎన్ని కష్టాలు పడుతున్నారో ప్రతి ఒ





క్కరూ ఆలోచించాలని అన్నారు. ఇంట్లో ఉన్నా లేకు న్నా వారి పడే కష్టాలను విద్యార్థులైన మీరు పడకూ డదని అడిగిన వెంటనే అడిగినంత ఇచ్చి మీ ఆనం దంలో వారు ఆనందం పొందుతున్నారన్న విషయం యువత గమనించాలని హితవు పలికారు.మాదకద్ర వ్యాలు వాడటం వల్ల మీ కుటుంబ సభ్యులు ఎంత బాధకు లోనవుతారో అర్థం చేసుకోవాలని యువతకు సూచించారుఈ కార్యక్రమంలో ఎస్సైలు సోమేశ్వరరా వు కాలేజ్ ప్రిన్సిపల్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. మాదకద్రవ్యాల

వాడకంపై విద్యార్థులకు అవగాహన సదస్సులో ఏసీబీ జనార్ధన్ నాయుడు సిఐ హనీష్ నందిగామ జూలై 24 ప్రజా పాలన ప్రతినిధి: మాదకద్రవ్యాల వాడకం పై విద్యార్థులకు ఏసీపి జ నార్దన్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక చైతన్య ఏసీ క ళాశాల క్యాంపస్ లో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు ఈ సదస్సులో భాగంగా ఆయన మాట్లా డుతూమాదకద్రవ్యాలకు బానిసై విద్యార్థులు బంగా రు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారునేటి యువ త మాదకద్రవ్యాలకు వెంటనే ఆకర్షణకి లోనై చెడు వ్యసనాలకు బానిసలై బంగారు లాంటి జీవితాన్ని నా శనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారుసీఐ హనీష్ మాట్లాడుతూమీ తల్లిదండ్రులు మిమ్మల్ని చ దివించడానికి ఎన్ని కష్టాలు పడుతున్నారో ప్రతి ఒ క్కరూ ఆలోచించాలని అన్నారు. ఇంట్లో ఉన్నా లేకు న్నా వారి పడే కష్టాలను విద్యార్థులైన మీరు పడకూ డదని అడిగిన వెంటనే అడిగినంత ఇచ్చి మీ ఆనం దంలో వారు ఆనందం పొందుతున్నారన్న విషయం యువత గమనించాలని హితవు పలికారు.మాదకద్ర వ్యాలు వాడటం వల్ల మీ కుటుంబ సభ్యులు ఎంత బాధకు లోనవుతారో అర్థం చేసుకోవాలని యువతకు సూచించారుఈ కార్యక్రమంలో ఎస్సైలు సోమేశ్వరరా వు కాలేజ్ ప్రిన్సిపల్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్టు పంపిణీ



ప్రజాపాలన రాజుపాలెం : నత్తెనపల్లి నియోజకవర్గ రాజుపాలెం మండలం అంచులు వారి పాలెంలో ఘనంగా, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్టు, అంచుల వారి పాలెం లో ఘనంగా పంచడం జరిగింది, ముఖ్యఅతిథిగా, రాజుపాలెం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు, తోట నర్సయ్య గారు, చేతుల మీదుగా పంచడం జరిగినది,ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ కార్యకర్తలకుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ఐదు లక్షల బీమాసౌకర్యాన్ని కల్పించారాని అన్నారు.అలాగే మనం 500 రూపాయలు కడితే,పవన్ కళ్యాణ్ గారు జనసేన పార్టీ కార్యకర్తల కోసం, తన కష్టపడ్డ సొంత సొమ్మును 2000 రూపాయలు, కలిపి, తన సొంత డబ్బును ఇన్సూరెన్స్ గా కట్టి, జనసేన కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచిన ఒక పవన్ కళ్యాణ్ గారిని, చెప్పడం జరిగినది,కుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించారాని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ, క్రియాశీలక వాలంటరీ , తోట హరిబాబు, అనుపాలెం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు, తోట లక్ష్మీ నారాయణ, గారు అంచుల వారి పాలెం ఉపాధ్యక్షులు, కోటి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు, తోట వెంకటేశ్వర్లు, అనుపాలెం సీనియర్ నాయకుడు వీర్ల బ్రహ్మేశ్వ .

# మణిపూర్ లో జరిగిన దాడులపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి: ఏఐవైఎఫ్, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు. డిమాండ్...

పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 24 (ప్రజా పాలన ప్రతినిధి)మణిపూర్ మారణ హోమానికి నిరసనగా పల్నాడు జిల్లా నరసరావుపేటలో అఖిలభారత యువజన సమైక్య, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన ర్యాలీని చేపట్టారు. మణిపూర్ మారణ హోమానికి నిరసనగా అఖిల భారత యువజన సమైక్య మోడీ అమిత్ షా డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్



పల్నాడు జిల్లా కన్వీనర్,షేక్ సు,కో కన్వీనర్ బుదాల సాగర్ బాబు,మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు చెరుకుపల్లి నిర్మల,మాట్లాడుతూ ఏ రాజ్యాంగం ప్రకారం నరేంద్ర మోడీ అమిత్ షా ఎన్నికయ్యారో అదే రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగా రోజురోజుకు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా నరేంద్ర మోడీ అమిత్ షా ప్రవర్తన ఉందని ఇలాగే కొనసాగితే 2024 ఇంటికి వెళ్ళటం కాయం అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారమే ధ్యేయంగా దేశంలోని అనేక రాష్ట్రాల్లో మతకల్లోలాలు రేపుతూ వివిధ రాష్ట్రాలలోని వివిధ తెగల మధ్య విచ్చిన్న వైశాల్యాలను మతాలకు పులిమి ఒక మతానికి సంబంధించి ప్రజలపై దాడులకు తెగబడుతూ హతమార్చడం జరుగుతుందని ప్రజల మధ్య అంతర్యాలను తొలగించ వలసిన హోం మంత్రి అమిత్ షా నోరు మెదపకపోవడం అమానుషమని అన్నారు. మణిపూర్ లో ఇద్దరు స్త్రీలను బట్టలు లేకుండా ఊరేగింపు చేసిన ఘటన సభ్య సమాజం సిగ్గుపడేలా ఉందని కనీసం ప్రధాని నరేంద్ర మోడీ ఆ చర్యలను ఖండించకపోవడం శోచనీయమని హోం మంత్రి అమిత్షా శాంతి భద్రతలను కాపాడటంలో పూర్తిగా వైఫల్యం చెందారని తక్షణమే రాజీనామా చేయాలని, మణిపూర్ లో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా బిజెపి కుట్రని దేశ ప్రజలు తెలుసుకొని రాబోయే రోజుల్లో ఈ దేశం నుంచి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. మాట్లాడుతూ మణిపూర్ ఘటనపై పార్లమెంట్లో ప్రతిపక్షాలు నిరసన తెలియజేసి అడుగుతుంటే నోరెత్తి మాట్లాడలేని ప్రధాని మోదీ, అమిత్ షాలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఒక గిరిజన మహిళ రాష్ట్రపతిగా ఉన్న దేశంలో మహిళలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంటే దేశంలో మహిళా లోకం తలెట్టుకోలేక పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఏఐవైఎఫ్. నాయకులు పెరుపోగూ మార్క్, నీరుడి ఆనంద్,రూప్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పులిపాటి శశి, మహిళా సమాఖ్య నాయకులు యస్. దేవి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కడుతున్నవి ఇళ్లు కాదు..అవి ఊళ్లు..

**నరసరావుపేట శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**



గుంటూరు జిల్లా. గుంటూరు. జూలై 24( ప్రజాపాలన ప్రతినిధి. ): సిఆర్డిఏ పరిధిలో పేద అక్క చెల్లెమ్మలకు ఇళ్ల నిర్మాణం రూ. 1,829 కోట్ల వ్యయంతో 50,793 (జగనన్న లే అవుట్) పేదల ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి గౌ. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వై. యస్ జగన్మోహన్ రెడ్డి మరియు నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు పలువురు గౌరవ మంత్రివర్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వివక్షతలపై అక్షర సమరం చేసిన గుర్రం జాషువా

**పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక జైపాల్**
**విశ్వనరుడు జాషువాకి ఘన నివాళి**



సత్తెనపల్లి : ప్రజాపాలన :వివక్షలతపై అక్షరంతో అసమాన యుద్ధం చేసిన విశ్వనరుడు జాషువా సాహితీ సమరం నేటికి సమకాలీనమని పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలకా జైపాల్ అన్నారు. సోమవారం జాషువా వర్ధంతిని పురస్కరించుకొని రైల్వే స్టేషన్ మార్గంలో ఉన్న జాషువా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జైపాల్ మాట్లాడుతూ అసమానతలపై అలుపెరగని పోరాటం చేసి విశ్వనరుడను నేనని గర్వంగా ప్రకటించుకున్న జాషువా మన పల్నాడు జిల్లాకు చెందిన వాడే కావటం మనకు గర్వకారణం అన్నారు. నేటి తరానికి జాషువా సాహిత్యాన్ని తెలియజేయాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ముందుగా జాషువా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పెద్దింటి నాగేశ్వరరావు, చిలకా రమణయ్య, గొల్లపల్లి రాము,వేల్పుల అఖిల్, చిలక డాని, బండారు అనిల్, పలేపోగు రామచంద్రరావు, సిహెచ్ మోజెస్,మరియు యువకులు తదితరులున్నారు

# కిలికపుడి శ్రీనివాస్ కి మద్దతు తెలిపిన మాజీ మంత్రి దేవినేని ఉమా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ కంచికచర్ల జూలై 24 ప్రజాపాలన ప్రతినిధి :ఒకే రాష్ట్రం–ఒకే రాజధాని నినాదంతో హైదరాబాద్ నుంచి అమరావతికి 'రాజధాని టు రాజధాని' పాద యాత్ర చేస్తున్న అమరావతి పరిరక్షణ సమితి కన్వీనర్ కొలికపూడి శ్రీనివాస్ కి తెదేపా నేత, మాజీ మం త్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాజీ శాసనస భ్యురాలు తంగిరాల సౌమ్య మద్దతు పలికారుమూ డు రాజధానుల పేరిట సీఎం జగన్ ఆడుతున్న నాట కాన్ని ఆపాలని, అమరావతి రాజధాని మాస్టర్ ప్లా న్‌ను విధ్వంసం చేస్తూ ఆర్–5 జోన్‌లో చేస్తున్న నిర్మా ణాలు నిలిపివేయాలని అమరావతి పరిరక్షణ సమితి కన్వీనర్ కొలికపూడి శ్రీనివాసరావు డిమాండ్ చేశారుహైకోర్టు తీర్పులు లెక్కలేదు సుప్రీంకోర్టు తీర్పులు లె క్కలేదు ధర్మాసనం తీర్పును గౌరవించడం లేదన్నారు ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ చిన్నారిని అభినందించిన జిల్లా కలెక్టర్




గుడివాడ వాస్తవ్యులు వేగేశ్న సతీష్ రాజు,సుధా తమ కుమార్తె దన్వి వర్మ రెండు సంవత్సరాల 3 నెలల వయసులోనే వివిధ రకాల జంతువులు రంగులు పండ్లు తదితర వస్తువులు గుర్తించడంలో ప్రతిభ చూపినందుకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు అందజేసిన అభినందన పత్రం గోల్డ్ మెడల్ జిల్లా కలెక్టర్ కి స్పందన కార్యక్రమంలో చూపించగా జిల్లా కలెక్టర్ కూడా ఆ చిన్నారితో పాటు తల్లిదండ్రులను కూడా అభినందించారు.

# మళ్ళీ పాన్ ఇండియా రేస్ లోకి మెగాస్టార్

మెగాస్టార్ చిరంజీవి సెకండ్ ఇన్నింగ్స్ లో వరుసగా సినిమాలు చేసుకుంటూ ఫుల్ బిజీ అయిపోయారు. ఈ ఏడాది వాల్తేర్ వీరయ్య సినిమాతో సూపర్ సక్సెస్ ని తన ఖాతాలో వేసుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి సెకండ్ ఇన్నింగ్స్ లో వరుసగా సినిమాలు చేసుకుంటూ ఫుల్ బిజీ అయిపోయారు. ఈ ఏడాది వాల్తేర్ వీరయ్య సినిమాతో సూపర్ సక్సెస్ ని తన ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుతం భోళాశంకర్ సినిమాతో ఆగస్టు 11న ప్రేక్షకుల ముందుకి వచ్చేందుకు మెగాస్టార్ సిద్ధం అవుతున్నారు. మెహర్ రమేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా అవుట్ అండ్ అవుట్ కమర్షియల్ ఎంటర్టైనర్ గా ఉండబోతుంది. తమన్నా భాటియా ఈ మూవీలో మెగాస్టార్ కి జోడిగా నటిస్తోంది. కీర్తి సురేష్ చిరంజీవి చెల్లెలుగా కీలక పాత్రలో కనిపించబోతుంది. ఈ చిత్రం తర్వాత మెగాస్టార్ కళ్యాణ్ కృష్ణ కురసాల దర్శకత్వంలో బ్రో డాడీ సినిమా రీమేక్ ని సెట్స్ పైకి తీసుకొని వెళ్లబోతున్నారు. ఈ సినిమా వచ్చే నెలలో ప్రారంభం అయ్యే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న మాట. సెట్టయినట్టే దీని తర్వాత మరల మెగాస్టార్ చిరంజీవి పాన్ ఇండియా రేస్ లోకి రాబోతున్నారు. ఇప్పటికే సైరా నరసింహారెడ్డి సినిమాతో మెగాస్టార్ పాన్ ఇండియా మూవీ చేశారు. కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కబోయే సినిమా తర్వాత బింబిసారా ఫేమ్ వశిష్ట మల్లిడితో ఓ సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. సోషియో ఫాంటసీ కథాంశంతో ఈ మూవీ ఉండబోతోంది. ఈ సినిమాని పాన్ ఇండియా రేంజ్ లో తెరకెక్కించడానికి ప్లాన్ జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. సైరా నరసింహారెడ్డి తర్వాత మెగాస్టార్ చేయబోయే భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ ఇదే కావడం విశేషం. సుమారు 250 కోట్ల బడ్జెట్ ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నట్లుగా తెలుస్తోంది. జగదేకవీరుడు అతిలోకసుందరి తరహాలోనే ఈ సినిమాను కూడా డిఫరెంట్ సోషియో ఫాంటసీ బ్యాడ్ డ్రాప్ లోనే వశిష్ట మల్లిడి ఆవిష్కరించబోతున్నట్లుగా ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తున్న మాట ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ జరుగుతుందని తెలుస్తోంది వచ్చే ఏడాది ఈ సినిమా స్టార్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. మెగాస్టార్ చిరంజీవికి బాగా నచ్చడంతో ఈ కాన్సెప్ట్ కి ఒకే చెప్పినట్లు తెలుస్తోంది. సైరా నరసింహారెడ్డితో పాన్ ఇండియా స్థాయిలో సక్సెస్ దక్కించుకోవాలని అనుకున్న అది సాధ్యం కాలేదు. మరి వశిష్ఠ మల్లిడి అయిన మెగాస్టార్ కి సూపర్ హిట్ ఇస్తాడేమో చూడాలి.



# 'గుంటూరు కారం'లో వారిద్దరు సిస్టర్స్ అట




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో 'గుంటూరు కారం' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ మూవీ గురించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తోంది. ఈ సినిమాలో హీరోయిన్స్ గా నటిస్తున్న శ్రీలీల, మీనాక్షి చౌదరి ఇద్దరు సిస్టర్స్ గా నటిస్తున్నారని.. కాకపోతే ఇద్దరికీ తండ్రి ఒకరు అయినా, తల్లులు మాత్రం వేరు అని, ఇద్దరి మధ్య కోల్డ్ వార్ నడుస్తోందని.. ముఖ్యంగా వీరిద్దరి మధ్య మహేష్ పాత్ర చాలా ఇంట్రెస్టింగ్ గా సాగుతుందని తెలుస్తోంది. ఇక ఈ చిత్రాన్ని ఎట్టి పరిస్థితిల్లోనూ జనవరి 13న గ్రాండ్ రిలీజ్ చేయాలని మూవీ టీం ప్లాన్ చేస్తుంది. గుంటూరు మిర్చి యాడ్ నేపథ్యంలో ఈ కథ నడుస్తోందని.. సినిమాలో ఫ్యామిలీ సెంటిమెంట్ కూడా హైలైట్ గా ఉంటుందని టాక్. మహేష్ బాడీ లాంగ్వేజ్ కి సరిపడే సరికొత్త స్టోరీతో త్రివిక్రమ్ ఈ సినిమా కథని ప్లాన్ చేశాడట. పైగా ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఒకేసారి రిలీజ్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. హారిక %ఒ% హాసిని క్రియేషన్స్ భారీ ఎత్తున ఈ సినిమాని నిర్మిస్తోంది. ఈ సినిమా మహేష్ కెరీర్లో 28వ సినిమాగా తెరకెక్కుతుంది. ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తున్నాడు.


# మెగా ప్రిన్స్ తో మహేశ్ భామ.. సెట్టయినట్టే



మెగా ఫ్యామిలీ హీరో వరుణ్ తేజ్ ఇంట్రడక్షన్ అవసరం లేదు. కెరీర్ ప్రారంభం నుంచి ఓ ఇమేజ్ ఛట్రంలో ఇరుక్కోలేదు. డిఫరెంట్ కాన్సెప్ట్ స్టోరీస్ ను సెలెక్ట్ చేసుకుంటూ కెరీర్లో ఒక్కో అడుగు ముందుకేస్తున్నారు. మెగా ఫ్యామిలీ హీరో వరుణ్ తేజ్ ఇంట్రడక్షన్ అవసరం లేదు. కెరీర్ ప్రారంభం నుంచి ఓ ఇమేజ్ ఛట్రంలో ఇరుక్కోలేదు. డిఫరెంట్ కాన్సెప్ట్ స్టోరీస్ ను సెలెక్ట్ చేసుకుంటూ కెరీర్లో ఒక్కో అడుగు ముందుకేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఆరడుగుల మెగా హీరో.. 'గాండీవధారి అర్జున' అనే భారీ యాక్షన్ ఫిల్మ్ చేశారు. ఆగస్టు 25న మూవీ రిలీజ్ రెడీగా ఉంది. దీని తర్వాత ఆయన.. వైవిధ్య చిత్రాల దర్శకుడు 'పలాస 1978', 'శ్రీదేవి సోడా సెంటర్' ఫేమ్ కరుణ కుమార్‌తో ఓ సినిమా చేయనున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అయితే తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్ ఫిక్స్ అయింది. 'హిట్' మూవీ సక్సెస్ తో జోష్ మీదున్న మీనాక్షి చౌదరిని ఎంపిక చేశారు మేకర్స్. రీసెంట్ గా మహేశ్ బాబు 'గుంటూరు కారం' చిత్రంలోనూ సెకండ్ హీరోయిన్ గా ఎంపికైంది. తొలిసారి సూపర్‌స్టార్ చిత్రంలో నటించే అవకాశం అందుకున్న ఈ యంగ్ బ్యూటీ.. అంతలోనే మెగా హీరో సరసన నటించే అవకాశాన్ని కూడా దక్కించుకుంది. ఈ మధ్యే చర్చలు జరిగాయట. కథ నచ్చి మీనాక్షి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. ఇకపోతే ఈ చిత్రం దర్శకుడు కరుణ కుమార్ గురించి తెలిసిందే. తొలి చిత్రంతోనే ఆడియెన్స్ ను ఆకట్టుకున్నారు. పలాస చిత్రం బాక్సాఫీస్ వద్ద విమర్శకులు ప్రశంసలను అందుకుంది. ఆ తర్వాత సుధీర్ బాబు కథానాయకుడిగా 'శ్రీదేవి సోడా సెంటర్'ను తీశారు. ఇది బాక్సాఫీస్ వద్ద యావరేజ్‌గా నిలిచింది. ఇప్పుడు మూడో చిత్రంగా వరుణ్ తేజ్‌తో కలిసి ఓ భిన్నమైన కథతో సినిమా చేయనున్నారు. ఈ చిత్రం.. 1960ల బ్యాక్‌డ్రాప్‌లో సాగనుందని అంటున్నారు. బాగా పరిశోధించి దర్శకుడు కథను సిద్ధం చేశారని తెలిసింది. ఇప్పటి వరకు కెరీర్‌లో చేయనటువంటి పాత్రలో వరుణ్ తేజ్ కనిపించనున్నారని చిత్ర వర్గాల సమాచారం. మాసివ్ రోల్ గా ఉంటుందని అంటున్నారు. ఈ పాత్ర కోసం వరుణ్ తన మేకోవర్‌నుకూడా మార్చుకోనున్నారట. స్ట్రాంగ్ డేట్ సెట్ చేసుకున్నాడుగా.. సినిమాను భారీ బడ్జెట్‌తో వైరా ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై విజేందర్ రెడ్డి తీగల, మోహన్ చేకూరి సంయుక్తంగా నిర్మించనున్నారు. వరుణ్ కెరీర్ లో ఇదే భారీ చిత్రం కానుంది. ఇప్పటికే ఈ బ్యానర్‌లో నాని 30 'హాయ్ నాన్న' తెరకెక్కుతోంది. సినిమాను జులై 27న ప్రారంభించనున్నారని ప్రచారం సాగుతోంది. జీవీ ప్రకాష్ కుమార్‌ను సంగీత దర్శకుడిగా తీసుకోవాలని మూవీటీమ్ భావిస్తోందట. ఆయనతో చర్చలు జరుగుతున్నాయట. ఇకపోతే ఈ సినిమాతో పాటు వరుణ్.. శక్తి ప్రతాప్ సింగ్ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా చేయనున్నారని ఇన్ సైడ్ టాక్.

# 'దేవర'లో వైల్డ్ ఫ్లాష్ బ్యాక్

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ తన దర్శకత్వంలో దేవర అనే సినిమా చేస్తున్నాడు. అయితే, తాజాగా ఈ సినిమాకి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ గాసిప్ వినిపిస్తోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ పై ఓ వైల్డ్ ఫ్లాష్ బ్యాక్ ఉంటుందట. ఈ ఫ్లాష్ బ్యాక్ లో ఎన్టీఆర్ పూర్తిగా రఫ్ అండ్ రగ్గుడ్ లుక్ లో కనిపిస్తాడని, ఈ ఫ్లాష్ బ్యాక్ లో వచ్చే సీన్స్ కూడా భారీ యాక్షన్ తో నడుస్తాయని.. ముఖ్యంగా సముద్రం నేపథ్యంలో ఈ ఫ్లాష్ బ్యాక్ గొప్ప విజువల్ వండర్ గా ఉంటుందని తెలుస్తోంది. ఎంతైనా కొరటాల ఈ కథ కోసం చాలా నెలలు కసరత్తులు చేశాడు. మరి కథలో కొరటాల శివ ఎలాంటి ఎలిమెంట్స్ రాశాడో చూడాలి. ఇక ఎన్టీఆర్ – కొరటాల శివ కలయికలో ఈ సినిమా వస్తుండే సరికి, ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఒకేసారి రిలీజ్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే ఎన్టీఆర్ – కొరటాల కాంబినేషన్ లో గతంలో వచ్చిన 'జనతా గ్యారేజ్' పెద్ద హిట్ కావడంతో ఈ సినిమాపై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. పైగా ఆర్ఆర్ఆర్ తర్వాత ఎన్టీఆర్ నుంచి వస్తున్న సినిమా ఇది.




# హీరో సూర్య పుట్టిన రోజున విషాద సంఘటన!

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ఈరోజు తన 48వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. నటుడి పుట్టినరోజును పురస్కరించుకుని, శివ దర్శకత్వం వహించిన అతని కొత్త చిత్రం కంగువా యొక్క గ్లింప్స్ ను మేకర్స్ విడుదల చేశారు. ఇది ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు ఈ ప్రత్యేకమైన రోజును సెలబ్రేట్ చేసుకుంటున్నారు. అయితే నేడు పెద్ద విషాద సంఘటన చోటు చేసుకుంది. నటుడి ఫ్లెక్సీ బ్యానర్లు కట్టే సమయంలో సూర్యకు చెందిన ఇద్దరు టీనేజ్ అభిమానులు విద్యుత్ షాక్‌తో మరణించారు. ఆంధ్రప్రదేశ్‌లోని నరసరావుపేటలో ఈ దారుణం జరిగింది. మృతి చెందిన అభిమానుల వయస్సు 19, 20 ఏళ్లు ఉంటుందని, స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధిత కుటుంబాలకు సినీ ప్రియులు, నెటిజన్లు తమ సంతాపాన్ని తెలియజేస్తున్నారు.



# నితిన్ ఎక్స్ ట్రా.. స్ట్రాంగ్ డేట్ సెట్ చేసుకున్నాడుగా..




యంగ్ హీరో నితిన్ ప్రస్తుతం వక్కంతం వంశీ దర్శకత్వంలో సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. నితిన్ 32 వర్కింగ్ టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కుతోంది. మెజారిటీ షూటింగ్ ఇప్పటికే కంప్లీట్ అయ్యింది. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. మాస్ యాక్షన్ కథాంశంతో ఈ మూవీ ఉండబోతోందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ సినిమాకి సంబందించిన ఫస్ట్ లుక్ ని తాజాగా రిలీజ్ చేశారు. దీంతో పాటు టైటిల్ ని కూడా ఎనౌన్స్ చేశారు. సినిమాకి ఎక్స్ ట్రా అనే టైటిల్ ని ఖరారు చేశారు. ఆర్డనరీమెన్ ట్యాగ్ లైన్ గా పెట్టారు. అలాగే ఫుల్ గెడ్డంతో బ్లాక్ డ్రెస్ లో సీరియస్ నోట్ లో ఒక లుక్ ఉంది. దానికి ముందుగా క్లాప్ బోర్డు ముందు స్టైలిష్ గా కూర్చున్న మరో లుక్ కూడా ఉంది. పోస్టర్ బ్యాక్ డ్రాప్ లో సినిమా స్క్రిప్ట్ వెర్షన్ ఇమేజ్ ని రిప్రజెంట్ చేశారు. ఓవరాల్ గా ఈ పోస్టర్ లో మూవీ థీమ్ కూడా డైరెక్ట్ గా రివీల్ చేశారు. ఇండస్ట్రీ బ్యాక్ డ్రాప్ లోనే ఈ కథ ఉండబోతోందని ఫస్ట్ లుక్ పోస్టర్ తో కన్ఫర్మ్ అయ్యింది. ఎక్స్ ట్రా అని టైటిల్ పెట్టడం ద్వారా అతని పాత్ర తీరుని ఆవిష్కరించారు. ఫస్ట్ లుక్ పోస్టర్ పరంగా అయితే ఇంప్రెసివ్ గా ఉందని చెప్పాలి. సెట్టయినట్టే నితిన్ కెరియర్ లో మొదటిసారిగా డిఫరెంట్ రోల్ ని ఈ మూవీ కోసం ట్రై చేస్తున్నాడు. నా పేరు సూర్య తర్వాత వక్కంతం వంశీ నుంచి రాబోతున్న సినిమా ఎక్స్ ట్రా. ఈ సినిమా నితిన్ హోమ్ బ్యానర్ శ్రేష్ఠ మూవీస్ లో తెరకెక్కుతోంది. హరీష్ జయరాజ్ చాలా కాలం తర్వాత తెలుగులో ఈ సినిమాకి సంగీతం అందిస్తున్నారు. డిసెంబర్ 23న ఎక్స్ ట్రా మూవీ రిలీజ్ చేయబోతున్నట్లు అఫీషియల్ గా కన్ఫర్మ్ చేశారుఇక అదే టైమ్ లో వెంకటేష్ సైంధవ్, నాని హాయ్ నాన్న రిలీజ్ కానున్నాయి. ఇక వక్కంతం వంశీ దర్శకుడిగా నా పేరు సూర్య మొదటి సినిమా. అది ఆశించిన స్థాయిలో సక్సెస్ ఇవ్వలేదు. అలాగే నితిన్ చివరి సినిమా మాచర్ల నియోజకవర్గం కూడా డిజాస్టర్ అయ్యింది. మరి వీరిద్దరి కాంబినేషన్ లో రాబోయే మూవీ ఏ మేరకు ప్రేక్షకులని మెప్పిస్తుందనేది చూడాలి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.